ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com


నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -302 పేజీలు - 08 వెల - 04/- బుధవారం17 సెప్టెంబర్ 2025

## డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది

# విదేశీయుల బహిష్కరణ



- మాదకద్రవ్యాల ముఠాలపై కేంద్ర ప్రభుత్వం భారీ చర్యలు
- ఎన్‌సీబీ నివేదిక ఆధారంగా కేంద్ర హెూం శాఖ నిర్ణయం
- జాబితాలో బంగ్లాదేశ్, నైజీరియా, మయన్మార్ దేశీయులు
- కొత్త వలస చట్టం నిబంధనల ప్రకారం బహిష్కరణ ప్రక్రియ
- ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో డిటెన్షన్ కేంద్రాల్లో ఉన్న విదేశీయులు

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సంబంధిత కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమారు 16,000 మంది విదేశీ పౌరులను దేశం నుంచి బహిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మిగతాది 2లో...

## తదుపరి దర్యాప్తుకు

# మేం రెడీ



**వివేకా హత్య కేసులో కీలక పరిణామం..**

**: సుప్రీంకోర్టుకు తెలిపిన సీబీఐ**

**వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ**

**తదుపరి దర్యాప్తుకు సిద్ధంగా ఉన్నామన్న సీబీఐ**

ఢిల్లీ , **సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** రె

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు చేపట్టేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) సుప్రీంకోర్టుకు తెలియజేసింది. పిటిషనర్లు కోరుతున్నట్లుగా విచారణను ముందుకు తీసుకెళ్లడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే దీనిపై న్యాయస్థానం నుంచి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉందని సీబీఐ పేర్కొంది. మిగతాది 2లో...

## ఈ ధరలతో రైతు ఎలా బతకాలి?



- రైతుకు రూ.3, బయట రూ.32.. ఇదేం పాలన?: చంద్రబాబు సర్కార్‌పై జగన్ ఫైర్
- కర్నూలులో కిలో ఉల్లి రూ.3, టమాటా రూ.1.5కు పడిపోయిందని జగన్ ఆవేదన
- ప్రభుత్వ కొనుగోలు హామీలు ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆరోపణ
- ప్రభుత్వం వెంటనే పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్

2లో.



# పనితీరు పెరగాల్సిందే

- రెండు నెలల్లో ఆన్‌లైన్‌లో వంద శాతం ఫైళ్లు
- ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తాం
- రెవెన్యూ శాఖ పనితీరు పెరగాల్సిందే
- రెవెన్యూలో త్వరితగతిన టెక్నాలజీ ఇంటిగ్రేషన్ పూర్తి
- చేతివృత్తులు, కులవృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం
- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు




అమరావతి, **సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** రెండు నెలల్లో వంద శాతం ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మ్యానిపులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తామన్నారు. :డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై రెండోరోజు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు సమీక్షించారు. ఎన్నిసార్లు చెబుతున్నా రెవెన్యూశాఖ సంతృప్త స్థాయిలో సేవలు అందించట్లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ-ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తామన్నారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు చంద్రబాబు సూచించారు. మిగతాది 2లో...



2లో.

## సాంప్రదాయ యుద్ధాలకు

# కాలం చెల్లింది

**కొత్త సవాళ్లకు సిద్ధంగా ఉండండి**

**: సైన్యానికి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు**

## బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

**1xBet బెట్టింగ్ యాప్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన ఈడీ**

- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పలకు సమన్లు
- నటుడు సోనూ సూద్‌ను కూడా విచారణకు పిలిచిన అధికారులు
- గతంలో శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను ప్రశ్నించిన ఈడీ



2లో.

## తిరుపతిలో విగ్రహం వార్

**శ్రీమహావిష్ణువు విగ్రహానికి ఘోర అపచారం**

**: భూమన కరుణాకర్ రెడ్డి**

**అది విష్ణుమూర్తి విగ్రహం కాదు, శనీశ్వరుడిది**

**: భూమనపై భానుప్రకాశ్ రెడ్డి ఫైర్**



తిరుమల, **సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** రె

పుణ్యక్షేత్రం పవిత్రతకు భంగం వాటిల్లేలా ఘోర అపచారం జరిగిందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే అలిపిరి నడకమార్గం వద్ద శ్రీమహావిష్ణువు విగ్రహాన్ని టీటీడీ యాజమాన్యం నిర్లక్ష్యంగా పడేసిందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోను విడుదల చేశారు. మిగతాది 2లో...

## విద్రోహ శక్తుల పట్ల

# అప్రమత్తత అవసరం

- సమాజంలో వైషమ్యాలు సృష్టించే శక్తులు పేట్రేగిపోతున్నాయి
- సామాజిక వర్గాల మధ్య అంతరాలు సృష్టించే యత్నాలు పెరిగిపోయాయి
- సోషల్ మీడియా పోస్టులు, ఫ్లెక్సీలపై నిఘా ఉంచండి
- మహిళల భద్రతలకు ప్రాధాన్యత ఇవ్వండి.. సుగాలి ప్రీతి కేసుపై ప్రత్యేక శ్రద్ధ చూపండి
- డ్రగ్స్ వ్యాప్తిపై ఉక్కుపాదం మోపాలి
- కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి,, **సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** రె

సమాజంలో వైషమ్యాలు సృష్టించేలా, సామాజికవర్గాల మధ్య అంతరాలు పెంచేలా ఈ మధ్య కొన్ని శక్తులు పేట్రేగిపోతున్నాయి. అలాంటి శక్తుల కదలికల పట్ల నిరంతరం నిఘా ఉంచాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అధికారులకు సూచించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు సమష్టిగా కష్టపడదామని పిలుపునిచ్చారు. సామాజిక వర్గాల మధ్య గొడవలుపెట్టేలా పెడుతున్న ఫ్లెక్సీలు, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, సభలు సమావేశాలపై పోలీసులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి... అలాంటి శక్తులను ముందస్తుగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రంలోకి పెట్టుబడులు రాకుండా, అభివృద్ధిని నిరోధించే విధంగా ప్రజల్లో వైషమ్యాలు సృష్టించేందుకు, మిగతాది 2లో...



## మందుల రీ-లేబులింగ్

# తప్పనిసరి కాదు

**మందుల రీ-లేబులింగ్‌పై ఫార్మా కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ఊరట**

**మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ**



ఢిల్లీ , **సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** రె

ఫార్మాస్యూటికల్ రంగానికి కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. కొన్ని వైద్య పరికరాలపై జీఎస్టీ రేట్లను ఇటీవల తగ్గించిన నేపథ్యంలో, మార్కెట్లో ఇప్పటికే ఉన్న మిగతాది 2లో...

# మందుల రీ-లేబులింగ్ తప్పనిసరి కాదు

(మొదటి పేజీ తరువాయి)
మందుల ప్యాకెట్లపై కొత్త ధరల స్టిక్కర్లను తప్పనిసరిగా అంటించాలన్న నిబంధనను రద్దు చేసింది. సెప్టెంబర్ 22లోపు మార్కెట్లోకి విడుదలైన స్టాక్‌ను వెనక్కి పిలవడం లేదా రీ-లేబులింగ్ చేయడం తప్పనిసరి కాదని ఫార్మాస్యూటికల్స్ విభాగం స్పష్టం చేసింది.
ఈ నెల ప్రారంభంలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వైద్య పరికరాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. ఈ మార్పు నేపథ్యంలో, మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను రీ-లేబుల్ చేయడం ఆచరణ సాధ్యం కాదని, ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని ఫార్మా పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) ఒక కీలక ప్రకటన జారీ చేసింది. పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేకుండా, సవరించిన ధరలతో కూడిన జాబితాను కంపెనీలు జారీ చేస్తే సరిపోతుందని తెలిపింది. ఈ కొత్త ధరల జాబితాను డీలర్లు, రిటైలర్లతో పాటు రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లకు, ప్రభుత్వానికి అందించాలని సూచించింది. రిటైలర్లు తమ వద్ద ఆ జాబితాను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించింది. దీనివల్ల మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఉండవని, రోగులకు మందుల కొరత ఏర్పడదని ప్రభుత్వం భావిస్తోంది.

**మరిన్ని సంస్కరణలు అవసరం: ఏఐఎంఈడీ**
జీఎస్టీలో మరిన్ని సంస్కరణలు చేపట్టాలని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మెడికల్ డివైస్ ఇండస్ట్రీ (ఏఐఎంఈడీ) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) రిఫండ్లలో ఉన్న పరిమితులు, ఇన్వర్టెడ్ డ్యూటీ సమస్యలను పరిష్కరించాలని కోరింది. సర్వీసులు, క్యాపిటల్ గూడ్స్‌పై చెల్లించిన ఐటీసీకి కూడా రిఫండ్ అనుమతించాలని, ఇన్‌పుట్స్‌పై ఒకే విధంగా 5 శాతం జీఎస్టీ విధించాలని సూచించింది.
ఏఐఎంఈడీ ఫోరమ్ కోఆర్డినేటర్ రాజీవ్ నాథ్ మాట్లాడుతూ, "ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో ఇన్‌పుట్స్‌పై చెల్లించిన జీఎస్టీకి పూర్తి రిఫండ్ ఇస్తున్నారు. దీనివల్ల వ్యాపారాలకు ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయి. మన దేశంలోనూ ఇలాంటి సంస్కరణలు తీసుకువస్తేనే ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గుతాయి... 'మేక్ ఇన్ ఇండియా' బలోపేతం అవుతుంది" అని అభిప్రాయపడ్డారు.

# తిరుపతిలో విగ్రహం వార్

(మొదటి పేజీ తరువాయి)
అలిపిరిలోని పాత చెక్ పాయింట్ వద్ద ఉన్న కారు పార్కింగ్ ప్రాంతంలో మలమూత్రాలు, మద్యం సీసాలు పడేసే చోట విష్ణుమూర్తి విగ్రహాన్ని వదిలేయడం దారుణమని భూమన ఆవేదన చెందారు. ఆ విగ్రహాన్ని చూస్తుంటే కన్నీళ్లు ఆగడం లేదని ఆయన వాపోయారు. హైందవ ధర్మం పట్ల, హిందూ దేవతల విగ్రహాల పట్ల ప్రస్తుత టీటీడీ యాజమాన్యం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో చెప్పడానికి ఇదే నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్, పాలకమండలి సభ్యులు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ తీవ్రమైన విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించాలని కోరారు. హిందుత్వ సంస్థలు, మఠాధిపతులు ఈ అపచారాన్ని గమనించి మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. టీటీడీ నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ, విగ్రహం ఉన్న ప్రదేశాన్ని చూపిస్తూ ఆయన వీడియో విడుదల చేశారు.




**అది విష్ణుమూర్తి విగ్రహం కాదు, శనీశ్వరుడిది: భూమనపై భానుప్రకాశ్ రెడ్డి ఫైర్**
టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై టీటీడీ పాలకమండలి సభ్యులు తీవ్రంగా స్పందించారు. అలిపిరి వద్ద నిర్లక్ష్యంగా పడేశారని చెబుతున్న విగ్రహం శ్రీ మహావిష్ణువుది కాదని, అది శనీశ్వరుడి విగ్రహమని వారు స్పష్టం చేశారు. టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే భూమన పథకం ప్రకారం అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు మండిపడ్డారు.
టీటీడీ సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. అలిపిరి వద్ద ఉన్న శిల్పకళా క్వార్టర్స్‌కు, టీటీడీకి ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. "బెంగళూరుకు చెందిన ఓ భక్తుడు అక్కడి శిల్పులకు శనీశ్వరుడి విగ్రహం కోసం ఆర్డర్ ఇచ్చారు. కానీ, తర్వాత దానిని తీసుకువెళ్లలేదు. ఆ విగ్రహాన్ని చూపించి భూమన అసత్య ప్రచారం చేస్తున్నారు. ఆయనకు శనీశ్వరుడి విగ్రహానికి, మహావిష్ణువు విగ్రహానికి కూడా తేడా తెలియకపోవడం విచారకరం" అని ఎద్దేవా చేశారు. ఈ తప్పుడు ప్రచారానికి గాను కరుణాకర్ రెడ్డి భక్తులందరికీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మరో సభ్యుడు, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కూడా భూమనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కరుణాకర్ రెడ్డితో పాటు వైసీపీ సోషల్ మీడియా విభాగం కూడా టీటీడీపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. "టీటీడీపై నిరాధారమైన వార్తలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా రాబోయే పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంటాం. భూమన చేసే ఫేక్ ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దు" అని సూచించారు. కరుణాకర్ రెడ్డి అసలు హిందువే కాదని ఎంఎస్ రాజు తీవ్ర ఆరోపణలు చేశారు.

# విద్రోహ శక్తుల పట్ల అప్రమత్తత అవసరం

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మంగళవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు నేతృత్వంలో జరిగిన కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో ఇతర మంత్రివర్గ సహచరులతో కలసి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతోపాటు పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలి. వారి రక్షణ విషయంలో ఖచ్చితమైన లక్ష్యాలను నిర్ధేశించుకుని ముందుకు వెళ్లాలి. సుగాలి ప్రీతి కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు తీసుకువెళ్లాలి. ఆ కుటుంబానికి త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలి. సాంఘిక సంక్షేమ హాస్టళ్ల వద్ద, ముఖ్యంగా బాలికల హాస్టళ్ల వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలి. సంక్షేమ హాస్టళ్ల వద్ద జరుగుతున్న నేరాలు వెలుగులోకి రావడం లేదు.

**శబ్ద కాలుష్య కారకాలపై పరిమితులు అవసరం**
రాష్ట్రంలో గత ప్రభుత్వంలో జరిగిన సంఘటనల దృష్ట్యా ఆలయాలు, ప్రార్ధనా మందిరాల వద్ద నిఘా విస్తృతం చేయండి. ఆలయాల ధ్వంసానికి పాల్పడే శక్తుల పట్ల అప్రమత్తత అవసరం. శబ్ద కాలుష్యానికి కారణం అవుతున్న డీజేలు, మైకుల అనుమతుల వ్యవహారంలో పరిమితులు పాటించాలి. ముఖ్యంగా మతపరమైన కార్యక్రమాలు, సినిమా ఫంక్షన్లలో డెసిబెల్ ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకోండి.



రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వ్యాప్తిపై ఉక్కుపాదం మోపాలి. గంజాయి, డ్రగ్స్ రవాణా, మార్కెటింగ్ చేసే వారిపై దృష్టి పెట్టండి. ముఖ్యంగా కళాశాలలు, స్కూళ్ల వద్ద అమ్మకాలు సాగించే శక్తులపై నిఘా ఉంచితే అసలు నింధితులను పట్టుకోవచ్చు. డ్రగ్స్, గంజాయి సప్లయ్ చైన్ ను బ్రేక్ చేస్తే సమాజంలో చాలా వరకు నేరాలు తగ్గుతాయి. దీనిపై అన్ని జిల్లాల ఎస్పీలు ప్రత్యేకంగా దృష్టి సారించాలి. డ్రగ్స్, గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ సాకారం కావాలన్నదే మనందరి లక్ష్యం కావాలి.

**తీవ్ర నేరాల సంఖ్య అదుపులోకి రావాలి**
డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ తదితర ప్రాంతాల్లో ఇటీవల కులాల మధ్య సమస్యలు తలెత్తాయి. సినిమా హీరోలు, నాయకులకు ఫ్లెక్సీలు వేసే సమయంలో కూడా కులాలను తీసుకువస్తున్నారు. అలాంటి ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసే వారిని కట్టడి చేయాలి. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో కఠినంగా వ్యవహరించండి. అవసరం అయితే లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు ప్రజల నుంచి సహకారం తీసుకోవాలి. ప్రజలతో స్నేహంగా మెలగండి. అదే సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించాల్సిన అవసరం లేదు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గాలి. తీవ్రమైన నేరాల సంఖ్య అదుపులోకి రావాలి. వచ్చే ఏడాది కాలంలో తీవ్రంగా పరిగణించబడే నేరాల సంఖ్యలో 33 శాతం తగ్గుదల కనబడాలి" అన్నారు.

# పనితీరు పెరగాల్సిందే




(మొదటి పేజీ తరువాయి)
ఆర్టీజీ జిల్లా కేంద్రాలు అక్టోబర్ చివరి నాటికి సిద్ధమవుతాయని చెప్పారు. ఇకపోతే రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు- చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవని మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.. రెవెన్యూలో టెక్నాలజీ ఇంటిగ్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సులో చర్చించారు. సింహాచల భూముల పంచ గ్రామాల సమస్యను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు పెద్దమొత్తంలో పరిష్కారం అవుతాయని తెలిపారు పోలీసు, రెవెన్యూ విభాగానికి వచ్చిన ఫిర్యాదులో 70 శాతం మేర ఉన్నాయని గుర్తుచేశారు. ఆర్ఓఆర్‌కు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. గత పాలకుల తప్పులతో ఈ స్థాయిలో ఏపీలో రెవెన్యూ, భూ వివాదాల ఫిర్యాదులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఈ ధరలతో రైతు ఎలా బతకాలి?

## రైతుకు రూ.3, బయట రూ.32.. ఇదేం పాలన?: చంద్రబాబు సర్కార్‌పై జగన్ ఫైర్

**, సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** రె
ఉల్లి, టమాటా పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని, ఇందుకు చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పంట ధరల పతనంలో చంద్రబాబు ప్రభుత్వం కొత్త రికార్డులు సృష్టిస్తోందని జగన్ ఎద్దేవా చేశారు. "కర్నూలులో కిలో ఉల్లి ధర కేవలం మూడు రూపాయలు, కిలో టమాటా రూపాయిన్నరకు పడిపోయింది. ఈ ధరలతో రైతు ఎలా బతకాలి?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గత కొన్ని వారాలుగా రైతులు తీవ్ర ఆవేదనతో గగ్గోలు పెడుతున్నా, ప్రభుత్వం కనీసం కనికరం చూపడం లేదని దుయ్యబట్టారు. ప్రజలు, రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోలేని ప్రభుత్వం ఉండి ఏం లాభమని ఆయన నిలదీశారు. క్వింటా ఉల్లిని రూ. 1,200కు కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనలు కేవలం నామమాత్రంగానే మిగిలిపోయాయని జగన్ ఆరోపించారు. కర్నూలు మార్కెట్‌లో తూతూమంత్రంగా వేలం నిర్వహించి, కొనేవారు లేరనే అభిప్రాయాన్ని కలిగించే ప్రయత్నం చేశారని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదని, కానీ అదే ఉల్లిపాయలు ఆన్‌లైన్ స్టోర్లలో కిలో రూ. 29 నుంచి రూ. 32 వరకు, రైతు బజార్లలో రూ. 25కు అమ్ముతున్నారని ఆయన గుర్తుచేశారు. రైతులకు, రిటైల్ ధరలకు మధ్య ఇంత వ్యత్యాసం ఉండటానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని అన్నారు. ఉల్లితో పాటు టమాటా రైతుల పరిస్థితి కూడా దయనీయంగా ఉందని, కొనేవారు లేక పంటను రోడ్ల పక్కన పారబోస్తున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసి వారికి అండగా నిలవాలని, మానవత్వం చాటుకోవాలని డిమాండ్ చేశారు.

# డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది విదేశీయుల బహిష్కరణ

నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ భారీ బహిష్కరణ ప్రక్రియకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇటీవలి కాలంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపట్టిన అతిపెద్ద చర్యల్లో ఇది ఒకటిగా నిలవనుంది. డ్రగ్స్ స్మగ్లింగ్ నుంచి రవాణా వరకు వివిధ రకాల నేరారోపణలు ఎదుర్కొంటున్న విదేశీయులను గుర్తించి, వారి జాబితాను ఎన్‌సీబీ సిద్ధం చేసింది.
ఈ జాబితాను ఇప్పటికే హోం మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత ఏజెన్సీలకు అందజేసినట్లు సమాచారం. బహిష్కరణకు గురికానున్న వారిలో బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, మయన్మార్, మలేషియా, ఘనా, నైజీరియా వంటి దేశాలకు చెందిన వారు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉన్న డిటెన్షన్ కేంద్రాల్లో అదుపులో ఉన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన వలస చట్టంలోని నిబంధనల ప్రకారం వీరిని వారి సొంత దేశాలకు పంపించే ప్రక్రియను చేపట్టనున్నారు.

# తదుపరి దర్యాప్తుకు మేం రెడీ

(మొదటి పేజీ తరువాయి)
మంగళవారం ఈ కేసుకు సంబంధించిన విచారణ సర్వోన్నత న్యాయస్థానం ముందుకు వచ్చింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి. రాజు వాదనలు వినిపించారు. ఈ కేసులో దర్యాప్తును మరింత కొనసాగించాలని పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోరారు. దీనిపై స్పందించిన సీబీఐ, కోర్టు ఆదేశాలు జారీ చేస్తే తాము విచారణ కొనసాగింపునకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది. 2019లో జరిగిన వివేకానందరెడ్డి హత్యోదంతం అప్పట్లో తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో జాప్యం జరుగుతోందని, పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని పిటిషనర్లు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సీబీఐ తన సన్నద్ధతను స్పష్టం చేయడంతో, ఇప్పుడు అందరి దృష్టి సుప్రీంకోర్టు తీర్పుపైనే నిలిచింది. దర్యాప్తు కొనసాగింపునకు న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా లేదా అనే విషయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ కేసులో కోర్టు వెలువరించబోయే తీర్పు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారే అవకాశం ఉంది.

# బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

ఢిల్లీ, **సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** రె
అక్రమ బెట్టింగ్ యాప్ '1%ఇదీవ్%'కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ప్రశ్నించిన అధికారులు.. తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, ప్రముఖ నటుడు సోనూ సూద్‌లకు సమన్లు జారీ చేశారు. ఈ నెలలోనే వారిని విచారించేందుకు ఈడీ సిద్ధమైంది.
ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెల 22న రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూ సూద్ విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేసినందుకు గాను వారి ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాలపై అధికారులు ఆరా తీయనున్నారు. కాగా, ఈ కేసులో భాగంగా బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి మంగళవారం తమ పత్రాలను ఈడీ అధికారులకు సమర్పించారు. ఈ విషయంపై వారి తరఫు న్యాయవాది శశి కౌశిక్ మాట్లాడుతూ, "వారు సమర్పించినవి సాధారణ పత్రాలు మాత్రమే. అందులో ముఖ్యమైనవి ఏమీ లేవు. విచారణలో భాగంగా అధికారులు వారి కాంటాక్టులను ధృవీకరించుకుంటున్నారు. ఇది కేవలం దర్యాప్తులో ఒక సాధారణ ప్రక్రియ మాత్రమే" అని వివరించారు. 1%ఇదీవ్% బెట్టింగ్ యాప్ కార్యకలాపాల్లో భారీగా మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ ఆరోపణలు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ యాప్‌కు ప్రచారకర్తలుగా వ్యవహరించిన ప్రముఖులపై దృష్టి సారించింది. గతంలో భారత మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను కూడా ఈడీ అధికారులు గంటల తరబడి ప్రశ్నించారు. సైప్రస్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థపై ఇప్పటికే యూకే, అమెరికా, రష్యా, స్పెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో ఆర్థిక అవకతవకల ఆరోపణలతో నిషేధం అమల్లో ఉంది. గతేడాది సంచలనం సృష్టించిన 'మహాదేవ్ సట్టా యాప్' కుంభకోణం తరహాలోనే ఈ కేసులో కూడా పలువురు సెలబ్రిటీల ప్రమేయం బయటపడటం గమనార్హం.

# సాంప్రదాయ యుద్ధాలకు కాలం చెల్లింది

## కొత్త సవాళ్లకు సిద్ధంగా ఉండండి

: సైన్యానికి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు

ఢిల్లీ, **సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి**
సాంప్రదాయ యుద్ధ పద్ధతులకు కాలం చెల్లాయని, ఇకపై దేశం ఎదుర్కోబోయేది సమాచార, సైద్ధాంతిక, పర్యావరణ, జీవ సంబంధిత యుద్ధాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఈ సరికొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం కోల్‌కతాలో జరిగిన కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2025లో ఆయన ప్రసంగించారు. ప్రస్తుత కాలంలో యుద్ధాలు ఎప్పుడు, ఎలా మొదలవుతాయో ఊహించడం చాలా కష్టమని రాజ్‌నాథ్ అన్నారు. "యుద్ధం రెండు నెలలు జరగొచ్చు, ఏడాది లేదా ఐదేళ్లయినా కొనసాగవచ్చు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు మన సైనిక సామర్థ్యం సరిపడా ఉండేలా చూసుకోవాలి" అని ఆయన సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సంఘర్షణల నేపథ్యంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న సైన్యం యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత అయిన 'సుదర్శన చక్ర' వ్యూహాన్ని నిర్మించేందుకు కమాండర్లు చొరవ తీసుకోవాలని రాజ్‌నాథ్ కోరారు. ఈ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు వాస్తవిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకు మధ్యకాలిక, పదేళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన 'జై' (జాయింట్‌నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్) మంత్రం ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు. ఆత్మనిర్భరత అనేది కేవలం నినాదం కాదని, అది మన దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి అత్యంత కీలకమైన అవసరమని ఆయన పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విజయం మన బలం, వ్యూహం, స్వావలంబనకు నిదర్శనమని కొనియాడారు. రక్షణ రంగంలో భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి కోసం ప్రైవేటు పరిశ్రమలు, విద్యాసంస్థలతో మరింత లోతైన భాగస్వామ్యం అవసరమని ఉద్ఘాటించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం17 సెప్టెంబర్ 2025

# నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:** నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె (పెన్ డౌన్) 18వ తేదీ నుండి 20 తేదీ వరకు అనగా గురు, శుక్ర, శనివారములు వరసగా (3) మూడు రోజులు తమ పనులకు స్వస్తి పలికి పెన్ డౌన్ ప్రకటించి సమ్మె చేస్తున్నట్లు నంద్యాల జిల్లా స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఫరూక్, రమేష్ లు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న 2.0 విధానంలోని ఆధార్ ఓటిపి, మొబైల్ ఓటిపి, పిడీఎఫ్ ఫీడింగ్ సమస్యలు, ప్రైవేట్ అటెండెన్స్ వగైరా సమస్యల వల్ల ప్రజల రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండు చేస్తూ నంద్యాల జిల్లాకు చెందిన యావత్తు దస్తావేజు లేఖర్లు సమ్మెను చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. కావున పై సమస్యలను ప్రభుత్వం వారు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు పట్టణ, గ్రామ ప్రజలు సహకరించవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాలిక్, శివరాం, సంజీవరావ్, సుబ్రహ్మణ్యం, గిరిబాబు, రామకృష్ణ, ప్రవీణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియాను కనుగొన్న శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ సేవలు చిరస్మరణీయం.

### సామాజిక వేత్త డోన్ పి. మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 16:**
డోన్ పట్టణం నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో మలేరియాను కనుగొన్న శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ వర్ధంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారులిసర్ రోనాల్డ్ రాస్ 13 మే, 1857 జన్మించారు. ఈయన వైద్యుడు, శాస్త్రవేత్త. ఇతనికి మలేరియా పారసైట్ జీవితచక్రానికి చెందిన పరిశోధనకు గాను 1902లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రధానం చేయబడింది. 1897 లో ఒక దోమ యొక్క జీర్ణశయాంతర ప్రేగులలో మలేరియా పరాన్నజీవిని ఆయన కనుగొన్నప్పుడు మలేరియా దోమల ద్వారా వ్యాపిస్తుందని ఋజువు చేసింది. ఈ వ్యాధిని ఎదుర్కునే పద్ధతికి పునాది వేసింది. అతను బహుముఖ ప్రజ్ఞాశాలి. భారతీయ వైద్య సేవలో 25 సంవత్సరాలు పనిచేశాడు. తన సేవలోనే అతను సంచలనాత్మక వైద్య ఆవిష్కరణ చేశాడు.సర్ రోనాల్డ్ రాస్ 16 సెప్టెంబర్, 1932 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటు వారి అడుగుజాడలలో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.ం

## నీట్ లో మెరిసిన బాల అకాడమీ ఆణిముత్యం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:** నంద్యాల నంద్యాల పట్టణం లోని, పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ, రవీంద్ర హై స్కూలు పాఠశాలలో 1 వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న దగుడు.రమ్యశ్రీ నేషనల్ ఎలిజిబిలిటి కమ్ఎంట్రన్స్ టెస్ట్ - 2025 లో ర్యాంకును సాధించడం జరిగినది. ఈ సందర్భముగా పాఠశాల విద్యార్థి అయిన దగుడు. రమ్య శ్రీ మాట్లాడుతూ ఈ రోజు ఈ నా విజయానికి ముఖ్య కారణము మా పాఠశాలలో చదువుకున్న విద్యనే పునాది అని ఇంతటి చక్కటి వాతావరణం కలిగిన పాఠశాల లో నేను చదువుకోవడము నాకు ఎంతో ఆనందము గా ఉన్నదని పాఠశాల డైరెక్టర్ రవీంద్ర కు, కరస్పాండెంట్ శ్రీమతి మాధవీలత కు నా హృదయపూర్వక నమస్కారములు అని తెలిపింది. అనంతరం పాఠశాల డైరెక్టర్ రవీంద్రనాథ్, మరియు కరస్పాండెంట్ శ్రీమతి మాధవీలత తమ పాఠశాల విద్యార్థిని అభినందించి, ఇంకా మరెన్నో విజయాలు భవిష్యత్తులో సాధించించాలని, కోరుతూ తమ విద్యార్థిని సన్మానించడము జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

## హిందుత్వమంటే ఆత్మ విజ్ఞాన మార్గం.

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.

### ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.




**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు సెప్టెంబర్ 16:**
హిందుత్వమంటే ఆత్మ విజ్ఞాన మార్గమని, శాశ్వతమైన ఆనందాన్ని కలిగించేది ఆత్మవిజ్ఞాన మార్గమేనని, భారతదేశానికి శాశ్వతమైన కీర్తి తెచ్చిపెట్టినది ఇదియేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని శ్రీ సాయిబాబా మందిరంనందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభ సందర్బంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం జి. బలరామాచార్య చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ధార్మిక సంఘం అధ్యక్షులు ఈపూరి ఓంకారమయ్య, కార్యదర్శి మాకా రాజశేఖర్, కోశాధికారి చింతా వెంకట శేషయ్య, అర్చకులు ఎం. నరసింహయ్య, శేషస్వామి, తితిదే ధర్మ ప్రచారమండలి సభ్యులు ఎ. శివశంకర రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ స్నేహాన్ని కోరుతున్న అగ్రరాజ్యాలు

- దేశ ప్రజలకు నెలరోజుల ముందే దీపావళి సంబరాలు.
- జీఎస్టీ పలాలతో ప్రజలందరూ ఆనందిస్తారు.
- 17 నా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినవేడుకలు.
- ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు.
- రాష్ట్ర చరిత్రలో నంద్యాలలో సేవాకార్యక్రమాల్లో ప్రథమ స్థానం సాధిస్తాం.
- నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ం

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:**
భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినవేడుకలు దేశవ్యాప్తంగా అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నట్టు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు.స్థానిక బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యక్రమ వివరాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వనాయకులు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు దేశవ్యాప్తంగా అంగరంగా వైభవంగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు సేవా పహాడ్ అనే పేరుతో సేవాకార్యక్రమాలు నంద్యాల జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నామని అన్నారు.నంద్యాల జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం ప్రధాని నరేంద్ర మోదీ కి పాలాభిషేకం తో ప్రారంభించి బాలాజీ కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు.నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి అన్నదానం చేస్తామన్నారు.జిల్లా లోని 7 నియోజకవర్గాలు,37 మండలాలు,మేజర్ పంచాయతీల్లో సేవా పహాడ్ కార్యక్రమాలు నిర్వహించడానికి సమావేశం ఏర్పాటుచేసుకుని జిల్లాకు ముగ్గురు కన్వీనర్లు ఏర్పాటు చేసి,బూతుస్థాయి కమిటీల వరకు సేవాకార్యక్రమాలు విజయవంతం చేసేందుకు ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.నేతల పుట్టినరోజుకు వస్తే వారిని కీర్తించడం



ఆనవాయితీగా వస్తుందని,అందుకు భిన్నంగా ఆయన పుట్టినరోజు గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్యకా ర్మికులను డిల్లీకి ఆహ్వానిస్తూ వారి కాళ్ళు కడిగిన సందర్భాన్ని సందేశం గా తీసుకుంటున్నామని అన్నారు.పుట్టినరోజు సందర్భంగా అన్ని ప్రాంతాల్లో రక్తదానం చేస్తే మరొకరి ప్రాణాలు కాపాడుతామని ,అలాగే ఆలయాలు,ఆర్టీసీ,రైల్వే,గ్రంథాలయాలు,బహిరంగ ప్రదేశాల్లో సుబ్రతా కార్యక్రమాలు చేపడతామన్నారు.ప్రతి ఒక్కరు అమ్మ పేరిట ఒక మొక్కను నాటడం,ఆశ్రమాలు,అనాథలకు చేయూత,లేనివారిని ఆదుకోవడం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల హయంలో భారత దేశం అభివృద్ధిచెందుతున్న దేశాన్ని అభివృద్ధి చెందే దేశంగా చేస్తున్నారని అన్నారు.దేశ ప్రజలకు జీఎస్టీ తగ్గించడంవల్ల 355 నిత్యవసర సరకులు తగ్గుముఖం పట్టడంతో నెలరోజుల ముందే దీపావళి వేడుకలు దేశ ప్రజలు చేసుకుంటారన్నారు.జీఎస్టీ ఫలాలు అందరూ ఆనందంగా పంచుకుంటారన్నారు.అగ్రరాజ్యమైన అమెరికా సైతం ఆలోచనలో పడేవిధంగా చేశారన్నారు. సాక్షాత్తు అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయని పరిస్తితి అగ్రరాజ్యానికి ఎదురైందని అన్నారు. కన్న తల్లి చనిపోయినా ఆ కార్యక్రమాలు ముగించుకొని దేశం కోసం పనిచేశారన్నారు.దాయాది దేశం పాకిస్తాన్ ఎప్పుడు భారత్ ను కీడు తలపెడుతున్నా పాకిస్తాన్ పార్లమెంట్ సమావేశంలో మోదీ జిందాబాద్ అనే నినాదాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.నేపాల్ లో ప్రజల తిరుగుబాటులో ప్రజలను మీడియా అడిగినా ప్రశ్నలకు భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ లాంటి నాయకత్వం కల్గిన ప్రధాని కావాలని చెప్పారన్నారు.చైనా లాంటి అగ్రరాజ్యాలు సైతం భారత్ తో స్నేహం కావాలని కోరుకునే పరిస్థితి వచ్చారన్నారు.వాణిజ్య ఒప్పందాల ఖరారు ఫలిస్తే భారత్ ను కొన్ని అగ్రాజ్యం అడుక్కునే పరిస్తితికి వస్తాయన్నారు.నంద్యాల రాష్ట్ర చరిత్రలో మిగిలిపోయే విధంగా సేవాకార్యక్రమాలు చేసి మొదటి స్థానం సాధించేందుకు అందరి కృషితో సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా సీనియర్ పాత్రికేయుడు మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

- సీనియర్ జర్నలిస్టులు, సహచరులు ఘనంగా అభినందనలు





**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:**
నంద్యాల పట్టణంలోని నందిపత్రిక కార్యాలయంలో మంగళవారం సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు, రిపోర్టర్లు, సహచరులు పాల్గొని ఆయనను అభినందించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మహేష్ యాదవ్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పత్రికా రంగానికి ఆయన అందిస్తున్న సేవలను ప్రముఖులు గుర్తుచేసి, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ప్రస్తుతం ప్రింట్ మీడియా సంక్షోభంలో ఉన్న తరుణంలో నంది పత్రిక మరియు పల్లె వెలుగు దినపత్రికలను విజయవంతంగా పాఠకుల కు చేరువ చేయడం అభినందనీయమనీ పలువురు కొనియాడారుఈ వేడుకలకు ప్రజారిపబ్లిక్ ఎడిటర్ నాగేంద్ర, ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్ రెడ్డి, నంది పత్రిక సీనియర్ రిపోర్టర్లు వెంకట్,సుధీర్, సీనియర్ సుబ్బు, పల్లెవెలుగు రిపోర్టర్ శివకుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. సీనియర్ రిపోర్టర్లు హాజరై మహేష్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పత్రికా సహచరులు ఆయనతో అనుభవాలను పంచుకున్నారు. సమాజ సమస్యలపై నిష్ఠతో రిపోర్టింగ్ చేస్తున్న మహేష్ యాదవ్ కృషి అందరికీ ఆదర్శమని పలువురు పేర్కొన్నారు.

## నంద్యాలను అభివృద్ధి చేసిన ఘనత మంత్రి ఫరూక్ కే సాధ్యం.!

**- టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:**
నంద్యాలను అభివృద్ధి చేసిన ఘనత మంత్రి ఫరూక్ కే సాధ్యమని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్. పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. నంద్యాల పద్మావతినగర్ లో సి.సి.రోడ్డు నిర్మాణం నాలుగు నెలల్లో పూర్తి చేసిన ఘనత మంత్రి ఫరూక్ కే దక్కుతుందన్నారు. నంద్యాలలో మెడికల్ కళాశాల పూర్తయిందని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని, మెడికల్ కళాశాల పనులు ఇంకా 70 శాతం పూర్తికావాల్సి ఉందని, తాము వాటిని పూర్తి చేస్తామన్నారు. మెడికల్ కళాశాలలో పరీక్షలు రాస్తున్న సమయంలో అక్కడ నేతలతో కలిసి ప్రెస్ మీట్ పెట్టడం దారుణమన్నారు. కేంద్ర నిధులు 17 కళాశాలలకు విడుదల చేస్తే అయిదు కళాశాలలు కూడా అసంతృప్తితో పూర్తి చేశారని ఆరోపించారు. రాజకీయ లబ్ది కోసం మెడికల్ విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ వెళ్లి విద్యార్థులను భాద పెట్టారన్నారని. నంద్యాల మెడికల్ కళాశాలలో వసతులు లేకుండా అసంతృప్తిగా నిర్మాణం చేసి నా హయంలోనే మెడికల్ కళాశాల పూర్తి అయిందని చెప్పడం ప్రజలు నవ్వుతున్నారని అన్నారు. గతంలో కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అప్పటి వైద్యశాఖామంత్రి ఎన్ఎండి ఫరూక్ ఎన్నో నిధులు మంజూరు చేశారన్నారని . కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చూసి ఓర్చుకోలేక పోతున్నారన్నారు అన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయాలంటే నిరంతర ప్రక్రియ అని, ఏడాదికో, రెండేళ్లకో పూర్తికాదన్నారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి చెందుతుందన్నారు. నంద్యాల పట్టణాన్ని దశల వారీగా అభివృద్ధి చేస్తామని ఫిరోజ్ హామీ ఇచ్చారు.
ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది రామచంద్రరావు, కౌన్సిలర్లు ఖండే శ్యామ్ సుందర్ లాల్, నాగార్జున, దూదేకుల జైనబి, శ్రీదేవి, మాజీ కౌన్సిలర్లు మధు సాయి, శివశంకర్, కొండారెడ్డి, కృపాకర్, వార్డు ఇంచార్జ్ లు సాయిరామ్, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ ,దూదేకుల ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి వైద్యుడు పరశురామ్ పై కేసులు నమోదు చేయాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:**
బండి ఆత్మకూరు మండలం.సంత జుటూరు ఆర్.ఎం.పి పరుశురాం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. పరశురాం క్లినిక్, మెడికల్ స్టోర్, ల్యాబ్ ను, వెంటనే చట్టబద్ధంగా జిల్లా ఉన్నతాధికారులు సీజ్ చేయాలి. ఆర్ఎంపీల అక్రమాలను అరికట్టాలి. ఈనెల 10వ తారీఖున అడ్డాకుల శ్రీనివాసులు ఆరోగ్యం బాగాలేక ఆర్ఎంపి వైద్యుని దగ్గరికి వెళ్ళగా అతడు బీపీ చెక్ చేసి ఎంత ఉందని అడగగా చెప్పలెదు. స్టైరాడు ఇంజక్షన్ ఇచ్చి తగ్గుతాదని చెప్పి అధిక మోతాదులు ఇవ్వడం వల్ల అది వికటించి, వాంతులు, విరోచనాలు, కాళ్ళు, చేతులు, బిగిసుకొని పోవడం రాని వైద్యంతో చేసి నా ఆరోగ్యాన్ని ప్రమాదానికి గురిచేసినాడు. అని చెప్పడం జరిగింది బాధితుడు. అడ్డాకుల శ్రీనివాసులు తెలిపాడు. ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకట సుబ్బన్న మాదిగ, మాట్లాడుతూ విచ్చలవిడిగా పెరిగిపోతున్న క్లినిక్కులు, అనుబంధం మెడికల్ స్టోర్లు, ల్యాబ్లు, పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు.. అర్హతలకు మించి యాంటీబయాటిక్, డైక్లో, ఎంబిబిఎస్, ఎండిలు, వాడే మందులను ఆర్ఎంపీలు వాడి బాటిల్ పెట్టి, వేలకు వేలు వసూలు చేస్తూ ప్రజల రక్తాన్ని పిలిచి మోసం చేస్తున్న ఆర్.ఎం.పి. ఆగడాలను అరికట్టాలని, లేకపోతే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరిస్తున్నాం. అలాగే ఆర్ఎంపీలు ఆగడాలను, మెడికల్ స్టోర్ లో దందాను. సైలెన్ బాటిల్ ఎక్కించడం ఎక్కువ డోసు వేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అన్ని మనిషిలో ఉన్న అన్ని రోగాలకు, ఆర్ఎంపీ, వైద్యం చేయడం, వచ్చి రాని వైద్యంతో, ప్రజల ప్రాణాలు తీసుకుంటున్న ఆర్ఎంపీపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు. చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని జిల్లా డిఎంహెచ్ఓ,ని మండల మెడికల్ ఆఫీసర్ ని డిమాండ్ చేస్తున్నాం.

# వక్ఫ్ చట్టంపై " సుప్రీమ్ " తీర్పును స్వాగతించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**చంద్రబాబు కృషితోనే జేపీసీ దృష్టికి వక్ఫ్ చట్ట సవరణలు.**

**మూడు అంశాలపై సుప్రీంకోర్టు స్టే.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:**
వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పును స్వాగతిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం సవరణలపై ముస్లిం వర్గాలలో నెలకొన్న ఆందోళనను దృష్టిలో పెట్టుకొని, వారి మనోభావాలకు అనుగుణంగా వక్ఫ్ చట్టంను జేపీసీ దృష్టికి వెళ్లేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేశారని ఫరూక్ పేర్కొన్నారు. అపుడు జేపీసి కొన్ని అసమంజస సవరణలను తొలగించగా, నేడు సుప్రీం కోర్టు మధ్యంతర తీర్పులో మిగిలిన అసమంజస సవరణలపై స్టే విధించిందన్నారు.
వక్ఫ్ చట్ట సవరణల అమలుపై సుప్రీం కోర్టు మధ్యంతర తీర్పును వెల్లడించి రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులను కాపాడి, తన ఔన్నత్యాన్ని చాటి చెప్పడంతో ప్రజల విశ్వాసాన్ని గెలిచిందన్నారు.వివాదస్పద అస్థిని కలెక్టర్ విచారణ చేసి అనుమతిస్తే తప్ప అది వక్ఫ్ ఆస్తిగా పరిగణించబడదన్న సవరణ, అయిదేళ్లుగా ఇస్లాం పాటిస్తున్న వ్యక్తి మాత్రమే వక్ఫ్ కి దానం చేయగలడు అనే సవరణపై స్టే విధించడం జరిగిందన్నారు. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్లో, ముస్లిమేతర సభ్యులు నలుగురు కంటే ఎక్కువ ఉండకూడదని, అలాగే రాష్ట్ర వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతర సభ్యులు ముగ్గురు కంటే ఎక్కువ ఉండకూడదని, వీలయినంతవరకు ముస్లింనే రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవో గా నియమించాలని సుప్రీంకోర్టు చెప్పిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.

# నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై వైద్యుల వివరణ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:**
నెరవాటి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ వినోద్ కుమార్, వైద్యం అందించిన డాక్టర్ ఫాతిమా మీడియాతో మాట్లాడుతూ.. వివరణ ఇచ్చారు. ఈనెల 12వ తేదీ రాత్రి హాబీబా అనే 20 సంవత్సరాల గర్భిణీ స్త్రీ ప్రసవం కోసం అడ్మిట్ చేయడం జరిగింది. డాక్టర్ ఫాతిమా ఎంబీబీఎస్ , ఎండి స్త్రీ వ్యాధి గైనకాలజీ నిపుణురాలు నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ విభాగం వైద్య సేవలు అందిస్తున్నారు. డాక్టర్ ఫాతిమా చాలా సంవత్సరాల నుండి గైనకాలజీ నిపుణురాలుగా నంద్యాలలో సేవలందిస్తున్నారు.ఈ పేషెంట్ కు కూడా డాక్టర్ ఫాతిమా సాధారణ ప్రసవం కోసం 12వ తేదీ రాత్రి నుండి 13వ తేదీ సాయంత్రం వరకు ప్రయత్నించడం జరిగింది. సాధారణ ప్రసవం జరిగే అవకాశం లేకపోవడంతో రోగి బంధువులకు వివరించి 13వ తేదీ సాయంత్రం సిజేరియన్ ఆపరేషన్ బిడ్డను బయటకు తీయడం జరిగింది. ఆపరేషన్ పూర్తయిన తర్వాత అకస్మాత్తుగా తల్లి ఆయాస పడడం జరిగింది. దానికి సంబంధించిన వైద్యం చేస్తుండగా రోగి పరిస్థితి త్వరితగతిన తీవ్రం కావడంతో ఒక బాటిల్ రక్తం ఎక్కించి ,నాడి పడిపోతుండడంతో దానికి సంబంధించిన ఇంజక్షన్లు ఇచ్చి రోగి అపస్మారక స్థితికి చేరుకోవడంతో ఎన్ఐటిసి ఐసీయూకి దగ్గరుండి తీసుకువెళ్లడం జరిగింది. అక్కడ ఐసియు వైద్యులు రోగిని బ్రతికించడానికి అవసరమైన చికిత్సలన్ని చేసినప్పటికీ, రోగి పరిస్థితి క్రమేన ప్రమాదకర స్థితికి చేరుకుని మృతి చెందడం జరిగింది. పేషెంట్ మృతి చెందడం పట్ల తీవ్ర విచారాన్ని, ఆవేదనను వ్యక్తం చేస్తున్నాం.
ఈ గర్భిణీ స్త్రీ కి ప్రసవం నిర్వహించడంలో గాని, సిజేరియన్ ఆపరేషన్ చేయడంలో, పేషెంట్ కు అకస్మాత్తుగా సమస్యలు ఉత్పన్నమైన సమయంలో వైద్య పరంగా చేయవలసిన చికిత్సలు, జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. ఏ సమయంలో కూడా వైద్యులు నిర్లక్ష్యం చూపలేదు. నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్ అరుణకుమారి ప్రధానంగా సంతానలేమి చికిత్సలు అందిస్తుండగా, ప్రసవాలు డాక్టర్ ఫాతిమా చేయడం జరుగుతున్నది. డాక్టర్ ఫాతిమా శిక్షణ పొందిన గైనకాలజీ స్పెషలిస్ట్ మరియు సుదీర్ఘకాలంగా అనుభవమున్న వైద్యురాలు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తమ దగ్గరికి వచ్చిన రోగికి మంచి చికిత్స అందించి బాగు చేయాలనే ప్రతి వైద్యుడు కోరుకుంటాడని ,అకస్మాత్తుగా చికిత్స సమయంలో రోగి పరిస్థితి తీవ్రమైనప్పుడు రోగి ప్రాణాలు కాపాడడం కోసం తన వంతు ప్రయత్న లోపం లేకుండా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. కొన్నిసార్లు రోగి అంతర్గత అవయవాల స్థితిగతులను బట్టి, ఇదివరకే ఉన్న ఇతర ఆరోగ్య సమస్యలు, జబ్బు తీవ్రతను బట్టి, వైద్య ప్రయత్నాలు ఫలించక రోగి మృతి చెందడం జరుగుతూ ఉంటుంది. ఇది రోగి బంధువులకు తీవ్ర విచారాన్ని, ఆవేదనను కలిగిస్తుంది అనడంలో సందేహం లేదు. అదేవిధంగా వైద్యం అందిస్తున్న వైద్యులకు కూడా తమ దగ్గర చికిత్స పొందుతున్న రోగి మరణిస్తే వారికి కూడా ఎంతో విచారం, బాధా కలుగుతుంది. ఎంతోమంది రోగులకు మంచి చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన వైద్యులు, ఏదైనా ఒక రోగిని కాపాడలేని పరిస్థితి వస్తే , వెంటనే వారిపై తీవ్ర ఆరోపణలు చేయడం, చికిత్సలో లోపం జరిగిందని దుర్భాషలాడడం సరికాదన్నారు. తమ రోగికి అందించిన చికిత్సలో లోపం జరిగిందని భావిస్తే రోగి బంధువులు చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉందన్నారు. అంతే గాని ఆవేశంలో వైద్యులపై, వైద్య సిబ్బందిపై దాడులు చేయడం, ఆసుపత్రి ఆస్తులు, పరికరాలు ధ్వంసం చేయడం సరికాదన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి ఏపీజీఈఏ కృషి.

**-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె నాగేంద్రప్ప.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 16:**
పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు కె. నాగేంద్రప్ప భరోసా ఇచ్చారు. మంగళవారం నంద్యాల జిల్లా కార్యాలయంలో, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు సంఘ జిల్లా అధ్యక్షుడు బి. యశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్పను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ యాప్‌లతో కలిపిన అదనపు బాధ్యతలు క్షేత్రస్థాయి ఉద్యోగులపై భారమవుతున్నాయని, సాంకేతిక సమస్యల కారణంగా డ్యూటీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వారి సమస్యలు విన్న నాగేంద్రప్ప మాట్లాడుతూ.. "పంచాయతీల బలోపేతానికి పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషిస్తున్నారు. మీ సమస్యల పరిష్కారానికై మా సంఘం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె ఆర్ సూర్యనారాయణ సారథ్యంలో నిరంతరం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారం సాధించే దిశగా కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ సెక్రటరీ వెంకటేష్, అసోసియేట్ ప్రెసిడెంట్లు వెంకటేష్, జమాలయ్య, అడిషనల్ జనరల్ సెక్రటరీ జిలాన్ భాష, వైస్ ప్రెసిడెంట్ స్వర్ణ శ్రీ, పబ్లిసిటీ సెక్రటరీలు వేదవతి చంద్రశేఖర రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రాజశేఖర్ రెడ్డి, శివశంకర్ నాయక్, లక్ష్మీ ప్రసన్న, జాయింట్ సెక్రటరీ రంగడు, ఈసీ సభ్యులు నాగేంద్ర నాయక్, శివశంకర్‌తో పాటు పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


# నంద్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ సెప్టెంబర్ 16:**
చాపిరేవుల మరియు పాండురంగాపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా వనరుల కేంద్రం, నంద్యాల వారు రైతు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య మాట్లాడుతూ.. వరి పంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించడం జరిగింది. వరి ప్రధాన పంటలో ఎరువులను మోతాదుకు మించి వాడరాదని, ఎకరాకు 96 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం, 32 కిలోల పొటాష్ లను ఇచ్చే ఎరువులను వేసుకోవాలని తెలిపారు. అలాగే నానో యూరియా మరియు నానో డి.ఏ.పి ఎరువుల వాడుక వలన పర్యావరణ మరియు భూమి కాలుష్యం తగ్గించి నాణ్యమైన దిగుబడులు పొందగలరని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలు సాగు చేయాలని ఇందుకు గాను రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. అధిక ఎరువుల వాడకం వలన భూమి చౌడుబారి భూసారం తగ్గుతుందని , తద్వారా పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుందని తెలిపారు. కావున రైతులు నానో జీవసంబంధమైన ఎరువులను పంటల సాగులో ఉపయోగించడం అలవర్చుకోవాలని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరించి పంటలు సాగు చేయాలని, దీని వలన నాణ్యమైన దిగుబడులు పొందటమే కాకుండా, అధిక మార్కెట్ ధర పొందగలరని తెలిపారు.అలాగే రైతులందరూ తప్పకుండా పంట నమోదు చేయించుకోవాలని ఇందుకుగాను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు బాలలింగామయ్య, శ్రీధర్ , రైతు సేవా కేంద్రం సిబ్బంది మౌనిక, సాలమ్మ మరియు రైతులు పాల్గొన్నారు.

# శిరివెళ్ల లో దేవుని ఆవు అంత్యక్రియలు

**- హిందూ సోదరుల ఏకతకు నిదర్శనం.**



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల సెప్టెంబర్ 16:**నంద్యాల జిల్లా శిరివెళ్ల మండల కేంద్రంలో ఓ దేవుని ఆవు అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం నాడు నాయి బ్రాహ్మణ కాలనీలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆవు మృతి చెందిన విషయాన్ని గ్రామస్థులు వెంటనే సమాజ సేవకుడు గంతి పార్థుడు కు తెలియజేశారు.గంతి పార్థుడు ఆధ్వర్యంలో గ్రామంలోని హిందూ సోదరులు కులమత భేదాలకు అతీతంగా ముందుకు వచ్చి సాంప్రదాయబద్ధంగా ఆవుకు శాస్త్రోక్త అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమానికి పాల్గొన్న అందరూ ఆర్థికంగా సహకరించారు. అంత్యక్రియలు జరిపేందుకు అవసరమైన ఏర్పాట్లలో జేసీబీ , ట్రాక్టర్ సహాయం తీసుకొని సమగ్రంగా నిర్వహించారు.గ్రామస్థులు కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేవుని ఆవుకు అంత్యక్రియలు నిర్వహించడం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.
ముందడుగు వేసి సాంప్రదాయబద్ధంగా ఆవుకు శాస్త్రోక్త అంత్యక్రియలు నిర్వహించిన హిందూ సోదరులను గ్రామ ప్రజలు అభినందించారు.ఈ సంఘటన గ్రామంలోని ఏకత , సామరస్యానికి ఒక మాదిరిగా నిలిచిందని గంతి పార్థుడు వ్యాఖ్యానించారు.

# టిడిపి సీనియర్ కార్యకర్త రూబెన్ మృతి.

**పూల మాలలు వేసి సంతాపం తెలిపిన మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ సెప్టెంబర్ 16:**మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త రూబెన్ ఈనెల 16వ తేదీన ఉదయం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి చెన్నూరు గ్రామానికి చేరుకుని, రూబెన్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. అన్ని విధాలుగా తమ కుటుంబానికి అండ ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూబెన్ మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈయన వెంట టిడిపి నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## లోక్సభలో ఉన్నతమైన ర్యాంకులు సాధించిన వారికి అభినందనలు తెలిపిన దండు మురళి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:** లోక్ సభలో 3 మరియు 11 వ ర్యాంకులు సాధించిన మన రాష్ట్ర కూటమి ఎం.పి లు వల్లభనేని బాల శౌరి, బైరెడ్డి శబరి లు సాధించిన సందర్భంగా నంద్యాల జనసేన పార్టీ నాయకులు దండు మురళి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ మాట్లాడుతూ..లోక్ సభలో పార్లమెంట్ సభ్యుల పనితీరు దేశ వ్యాప్తంగా నివేదిక విడుదల చేశారు. ఈ నివేదిక లో మచిలీపట్నం ఎం.పి వల్లభనేని బాల శౌరి మూడవ స్థానంలో నిలిచారు.
నంద్యాల ఎం.పి, టిడిపి లోక్ సభ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి పదకొండవ స్థానంలో నిలిచారు.
కూటమి ఎం.పి ల విజయాలు రాష్ట్రానికి వారి ప్రాంతాలకు గౌరవని తెచ్చాయి అన్నారు.

## అదనపు కట్నం కోసం భార్యను వేధింపులు

### ఆత్మహత్య చేసుకునేలా చేసిన భర్తకు జైలు శిక్ష



**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 16 ఆంధ్ర ప్రగతి,** జిల్లా పరిధిలోని కొలిమిగుండ్ల మండలం చింతలయపల్లి గ్రామంకు చెందిన నంద్యాల గోపాల్ కూతురైన రాజేశ్వరికి 2006 సంవత్సరంలో అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం చాగల్లు గ్రామానికి చెందిన కనకం కృష్ణయ్యతో వివాహం కావడం జరిగింది. రాజేశ్వరిని సుమారు 12 సంవత్సరములు బాగుగా చూసుకున్నారని, తరువాత 4 సంవత్సరాల నుండి కనకం రాజేశ్వరిని అతని భర్త కృష్ణయ్య, కృష్ణయ్య చిన్నాయన నారాయణ ఇద్దరు కలిసి ఆమెను అదనపు కట్నం తీసుకొనిరావాలని, శారీరకంగా మానసికంగా వేదించేవారని, ఆ వేధింపులు భరించలేక కనకం రాజేశ్వరి జీవితంపై విరక్తి చెంది చనిపోవాలని 4.3.2022వ తేదీన తన స్వగ్రామం చింతలాయపల్లెలో సూపర్ వాస్మోల్ త్రాగినదని, వెంటనే చికిత్స నిమిత్తం ఆమెను తాడిపత్రి ఆసుపత్రిలో చేర్పించినారని, తాడిపత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకొనలేక రాజేశ్వరి రాత్రి 9 గంటల సమయంలో చనిపోయినదని ఆమె తండ్రి నంద్యాల గోపాల్ 05.03.2022 ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరినాథ్ రెడ్డి కొలిమిగుండ్ల కేసు నమోదు చేసి విచారించి ఛార్జ్ షీట్ వేయడమైనది. సదరు కేసుకు సంబంధించి నంద్యాల కోర్టులో పిపి మోతిలాల్ నాయక్ వాదనలు వినిపించగా విచారణ అనంతరం నంద్యాల ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి తంగమణి ముద్దాయి అయిన కనకం కృష్ణయ్య క్రింద 3 సంవత్సరముల శిక్ష, రూ.2000/- జరిమాన, 306 క్రింద 7 సంవత్సరముల శిక్ష, %=ం%.2000 జరిమాన విధిస్తూ ఈదినం అనగా మంగళవారం తీర్పు చెప్పడం జరిగినది.

## బాల్యవివాహాలు మా దేవాలయంలో జరుపబడవు

### కోడుమూరు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం ప్రధాన పూజారి కర్నూలు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు శాల్వాది సురేంద్ర

**కోడుమూరు సెప్టెంబర్ 16 ఆంధ్ర ప్రగతి,**




కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలిద్దాం అంశంపై కోడుమూరు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం ప్రధాన పూజారి అయినటువంటి సెల్వాది సురేంద్ర మాట్లాడుతూ మా యొక్క దేవాలయంలో 18 సంవత్సరాల లోపు బాలికలకు మరియు 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు జరగవు ఎవరైనా చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అదేవిధంగా మా గ్రామంలో మా వీధిలో బాల్య వివాహాలను పూర్తిగా నిషేధిస్తున్నాము. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు మీ కుటుంబంలో గానీ మీ వీధిలో గాని మీ బంధువుల్లో గాని జరుగుతున్నట్లు మీకు తెలిసిన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా %ఖూూూ% టోల్ ఫ్రీ నెంబర్ 15100 నంబర్ కు కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వగలరు అని కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి అన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయం సంగం అధ్యక్షులు సల్వాది సురేంద్ర పాండురంగడు సోములు ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన రహదారి పట్ల పాలకుల నిర్లక్ష్యం.

## ప్రాణాంతకంగా మారిన కృంగిన దారి.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల సెప్టెంబర్ 16:** మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో నడివీధిలో ఉన్నటువంటి ప్రధాన రహదారి ఎస్సీ కాలనీ నుండి గ్రామంలోకి వచ్చే రహదారి కుంగి ప్రాణాంతకంగా దర్శనం ఇస్తున్నది. సుమారు మూడు నెలలుగా ఆటో ట్రాక్టర్ బస్సు లారీ వంటి వాహనాలు వెళ్లడానికి వీలు లేని విధంగా రహదారి కుంగి ప్రమాదకరంగా మారింది. నిత్యం రాకపోకలకు ఉపయోగపడే ప్రధాన రహదారి మరమ్మత్తులకు గురి కావడం వల్ల ఎస్సీ కాలనీలోని ప్రజలు చిన్నపాటి అవసరం వచ్చిన రాయలసీమ ఎక్స్ప్రెస్ హైవే ఎక్కాలచల్సిన పరిస్థితి ఎదురవుతున్నదని ఎక్స్ప్రెస్ హైవేలో ఎప్పుడు ఎలా ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి కుంగిపోవడం వల్ల ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లాలన్నా ఇతర గ్రామాలకు పొలాలకు వెళ్లాలన్నా హైవే వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామపంచాయతీ అధికారులు గానీ పాలకులు గాని నాయకులు గాని గత మూడు నెలలుగా స్పందించకపోవడం పట్ల రహదారి ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్తులు అన్నారు. యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో కల్వర్టులు గాని రహదారులు గాని మరమ్మత్తులకు గురి అయితే వాటిని పరిష్కరించాల్సిన నాయకులు పాలకులు, కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామం పుట్టినప్పటి నుండి ఉన్న రహదారిలో కల్వర్టు వద్ద రోడ్డు కృంగిపోయి గుంతలు పడగా గ్రామంలో నివసిస్తూ గ్రామపంచాయతీకి పన్నులు చెల్లిస్తూ గ్రామ ప్రథమ పౌరున్ని ఓటు ద్వారా ఎన్నుకొని గ్రామ ప్రజల పరిష్కారానికి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తే గ్రామానికి సంబంధించిన ప్రధాన సమస్య పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబించడం తీవ్ర అన్యాయమని గ్రామ ప్రజలు పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థులు రైతులు మహిళలు వృద్ధులు ఎక్స్ప్రెస్ హైవే ద్వారా వెళ్లాలంటే ఒక్క నిమిషానికి 250 కి పైగా వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీకి ఇటీవల విడుదలైన పలు గ్రాంట్లు నిధులు ఖర్చు చేసి ప్రధాన సమస్య అయినటువంటి కుంగిన రహదారిని మరమ్మత్తులు చేసి రాకపోకలు పునరుద్ధరించాలని యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలు అధికారులకు పాలకులకు విజ్ఞప్తి చేశారు.

# నంద్యాల పట్టణ చిరు వ్యాపారాలు రోజు వారి గేట్లు ఎవరికి కట్టవద్దు.

### -మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:**



నంద్యాల పట్టణంలోని చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం నాయకులు నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మాబున్నిసాని కలిసి నంద్యాల పట్టణ చిరు వ్యాపారులకు మున్సిపల్ అధికారులు గత వారం రోజుల నుండీ రోజు వారి గేట్లు వసూలు చేస్తున్న విషయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మాబున్నిసా మాట్లాడుతూ నంద్యాల పట్టణము లోని చిరు వ్యాపారులకు జనవరి నెల 31వ తేదీన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశములో రోజు వారి గేట్లు రద్దు చేస్తున్నట్లు కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగింది అని, అదేవిధముగా నే 2024ు 2025 వ సంవత్సరపు ప్రభుత్వ గేజిట్ నందు కూడా చిరు వ్యాపారుల గేట్ల రద్దు అంశాన్ని పొందు పరచడం జరిగిందని తెలిపారు. కావున నంద్యాల పట్టణములోని చిరు వ్యాపారాలు ఎవ్వరు కూడా రోజు వారి గేట్లు కట్ట వద్దని, ఎవరన్నా వ్యక్తులు చిరు వ్యాపారుల వద్ద గేట్లు వసూలు చేస్తున్నట్లు తెలిస్తే వారి మీద కఠిన మైన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ, ఈ విషయాన్ని కమీషనర్ తో మాట్లాడుతానని చిరు వ్యాపారులకు చైర్ పర్సన్ హామీ ఇవ్వడం జరిగింది. చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఆకుమల్ల రహీమ్ మాట్లాడుతూ స్ట్రీట్ వెండింగ్ వెల్ఫేర్ యాక్ట్ 2014 అదారంగా సుప్రీం కోర్ట్ ఆర్డర్ 2016 ప్రకారంగా, మేము గత ప్రభుత్వ ములో స్థానిక మ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ని సంప్రదించి పదే పదే మా విన్నపన్ని విన్నవించుకోగ అప్పటి మున్సిపల్ కమీషనర్ తో చర్చించి చిరు వ్యాపారులది న్యాయమైన దే అని భావించి మున్సిపల్ కౌన్సిల్ తో గేట్ల రద్దును తీర్మానం చేయించి చిరు వ్యాపారుల కు న్యాయం చేయడం జరిగింది. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణాన్ని మరియు ప్రభుత్వ గేజిట్ ను కూడా దిక్కరిస్తూ మున్సిపల్ కమీషనర్ గారు మున్సిపల్ చైర్ పర్సన్ కి గాని, కౌన్సిల్ సభ్యులకి గాని తెలపకుండా గేట్లను వసూలు చేయడం మొత్తం కౌన్సిల్ నే అవమానించినట్లు భావిస్తున్నామని. కావున చైర్ పర్సన్ గారు, కౌన్సిల్ సభ్యులు మా చిరు వ్యాపారులకు అండగా ఉండి న్యాయం చేసే విధముగా సహరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భముగా చైర్ పర్సన్ గారికి మరియు కౌన్సిల్ సభ్యులకు కృత్తతలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ రద్దు చేయబడిన గేట్లను అనధికారికంగా మళ్ళీ వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నా మున్సిపల్ కమీషనర్ మీద చట్ట పరమైన చర్యలు చేపట్టి మా చిరు వ్యాపారులని కాపాడండి అని తెలుపుతూ చిరు వ్యాపారాలు ఎవ్వరు కూడా రోజు వారి గేట్లు కట్టవద్దని, మున్సిపల్ అధికారులు వచ్చి గేట్లు కట్టాలి అని అడిగితె మా దృష్టికి తీసుకు రావాలని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా మేడమ్, వైస్ ఛైర్మెన్ గంగి శెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు సాదిక్, ఆరిఫ్ నాయక్ అబ్దుల్ కలాం, చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఆకుమల్ల రహీమ్, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మదార్ వలి, కార్యవర్గ సభ్యులు నబి రసూల్,సాయి, గురప్ప, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాల నిర్మాణం

### 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

### బ్రహ్మోత్సవాల్లో సిఫార్సు లేఖల దర్శనాలు రద్దు

### 24 చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాల్ర సమర్పణ

### ఇస్రో సహకారాంతో భక్తుల సంఖ్యను గణనకు నిర్ణయం

### టిటిడి పాలకమండలి పలు కీలక నిర్ణయాలు



తిరుమల **సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని తితిదే ధర్మకర్తల మండలిలో నిర్ణయించారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 6 ఆలయాల వరకు నిర్మిస్తామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. మతమార్పిడుల కట్టడికి శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మిస్తామన్నారు. ప్రధానంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించినట్లు- తెలిపిన ఆయన.. తొలిసారిగా బ్రహ్మోత్సవాలను ఇస్రో పరిశీలించబోతున్నట్లు- చెప్పారు. ఈనెల 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. 24 నుంచి అక్టోబరు 2 వరకు బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు- చేస్తున్నాం. ఈనెల 24న మీనలగ్నంలో ధ్వజారోహణం, అనంతరం సీఎం చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. పది రోజులపాటు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈనెల 28న శ్రీవారి గరుడసేవకు 3 లక్షల మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నాం. చిన్నపిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విధానం అమలు చేయబోతున్నాం అని బీఆర్ నాయుడు తెలిపారు. అంతకుముందు ఈవో అనిల్కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులతో కలిపి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్లెట్- 2025ని బీఆర్ నాయుడు విడుదల చేశారు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు- చేస్తున్నట్లు- టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవన్ లో మంగళవారం చైర్మన్ అధ్యక్షతన టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తో కలిసి చైర్మన్ మీడియాకు వివరించారు. తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు- వస్త్రాలను సమర్పిస్తారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు- చేపడుతున్నాం. అదే రోజు రాత్రి 9 గంటలకు శ్రీవారు పెద్దశేష వాహనంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. సెప్టెంబరు 25వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిఏసి- 5 శ్రీ వెంకటాద్రి నిలయాన్ని ప్రారంభిస్తారు. అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ఇస్రో సహకారంతో శాట్ లైట్ ఆధారంగా భక్తుల సంఖ్యను గణన చేసేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, వివిధ దేవతామూర్తుల ఆర్చిలు, ఎల్ఇడి తోరణాలు, అన్ని ప్రధాన కూడళ్ళలో పెద్ద ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బ్రహ్మోత్సల సందర్భంగా ఈ నెల 23వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్.ఆర్.ఐ, చిన్నపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేశారు. బ్రేక్ దర్శనాలు కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశారు.
ప్రతి రోజు 8 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఈ నెల 28న గరుడ సేవ సందర్భంగా ఈ నెల 27వ తేదీ రాత్రి 9 గంటల నుండి 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నాం. అదేవిధంగా, అలిపిరి, శ్రీవారి మెట్టు- నడక దారులు 28వ తేదీన రౌండ్ ద క్లాక్ తెరిచే ఉంటాయి. తిరుమలలోని రద్దీ ప్రాంతాల్లో అదనపు సిసి కెమెరాలు ఏర్పాటు- చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు స్వామివారి వాహనసేవలను వీక్షించేలా హెచ్డి క్వాలిటీతో నాణ్యంగా ప్రత్యక్ష ప్రసారం చేస్తాం. గరుడసేవనాడు 4 లక్షల మజ్జిగ ప్యాకెట్లు- భక్తులకు అందించేందుకు చర్యలు తీసుకున్నాం. తిరుమలలో భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా ఫల పుష్ప ప్రదర్శన, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు- చేస్తున్నాం. అదే విధంగా, కర్ణాటక రాష్ట్రం బెలగావిలోని కొలికోప్ప గ్రామంలో శ్రీవాణి ట్రస్టు నిధులతో 7 ఎకరాలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని నిర్మించేందుకు ఆమోదించాం. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం అనంతవరం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రూ. 7.20 కోట్లతో రాజగోపురం, ముఖ మండపం, శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి ఆభరణాలు, అదేవిధంగా ఆలయంలో తాగు నీటి సౌకర్యం, ఆర్చి, మరుగుదొడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు దశలవారిగా చేపట్టేందుకు నిర్ణయం. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురంలోని శ్రీ పట్టాభిరామస్వామివారి ఆలయ పుష్కరిణి, కల్యాణ వేదిక మండపం, రాజగోపురం, ఆర్చి, కల్యాణ మండపం తదితర అభివృద్ధి పనులకు రూ.5.73 కోట్లు-, తరిగొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి పుష్కరిణి పునః నిర్మాణానికి రూ.1.50 కోట్లతో పనులు చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్కు చెందిన బద్రి వెంకటరెడ్డి, బద్రి విష్ణువర్ధన్ రెడ్డిలు గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం కాజా గ్రామంలో సర్వే నంబరు 141-2లో రూ.89.54 లక్షల విలువ చేసే 0.74 సెంట్ల స్థలాన్ని దాతలు విరాళంగా అందించారు.

# కోట్లల్లో ఆదాయం వస్తున్నా తిప్పలే

## సామాన్యులకు సకాలంలో దక్కని దర్శనం -విఐపిల సేవలో తరిస్తున్న పాలకవర్గం



**తిరుమల సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** ఎవరు అధికారంలోకి వచ్చినా సామాన్య భక్తుల పేరు చెప్ప, విఐపిల సేవల్లో టిటిడి తరిస్తోంది. భగవంతుడికి - భక్తుడికి మధ్యన టిటిడి గీత గీసింది. అదేపనిగా విఐపిలు రావడం,వారికి సమయంకేటాయించడం పరిపాటిగా మారింది. తిరుమలకు సంబంధించిన అనేక విషయాలను మాజీ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు, మాజీ ఇవోలు గతంలో లేవనెత్తిన అంశాలను మూలన పడేశారు. రాజకీయంగా వాడుకోవడం ద్వారా సమస్యను గత టిడిపి ప్రభుత్వం తప్పుదోవ పట్టించింది. జగన్ ఐదేళ్ల పాలనలో అదే జరిగింది. ఇప్పుడుమళ్లా టిడిపి పాలనలోనూ అదే జరుగుతోంది. తిరుమల సమస్యలపై చర్చించకుండా కేవలం పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరించరాదు. ఇదో రకంగా స్వామి భక్తులను అవమానించడం తప్ప మరోటి కాదు. సమస్యను లేవనెత్తితే చర్చించే ధైర్యం చేయలేక పోయారు. ప్రపంచ ప్రఖ్యాత అధ్యాత్మిక క్షేత్రమైన తిరుమల, తిరుపతి దేవస్థానం (టిటిడి) స్వార్థపూరిత రాజకీయాలకు రణక్షేత్రంగా మారడం అవాంఛనీయం. ప్రజాసేవయే పరమావధిగా ఏర్పాటైన టిటిడి పాలక మండలి తర్వాత తర్వాత కాలంలో రాజకీయ నాయకులకు అధ్యాత్మిక విడిదిగా మారిపోయింది. అన్యమత ప్రచారాలు జరుగుతున్నా తేలికగా తీసుకున్నారు. గతంలో తిరుమల సంపదతో పేదలకు అత్యాధునిక వైద్య సేవలు, ఉన్నత విద్యాసముపార్జన చేసేందుకు వీలుగా విద్యా సంస్థలు నెలకొల్పి మానవ సేవే ప్రధానమని చాటారు. జంతు సంపదను, వృక్ష సంపదను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టి పర్యావరణహితానికీ కృషి సల్పారు. అలాంటి విశిష్టత ఉన్న తిరుమల, తిరుపతి దేవాలయాలు ఇప్పుడు రాజకీయ నేతల స్వార్థ ప్రయోజనాలకు వేదికగా మారిపోవడం దురదృష్టకరం. గతంలో అర్చకులు, సిబ్బంది సంక్షేమం కోసమంటూ ఏర్పాటు చేసిన ధార్మిక పరిషత్‌ను తర్వాత కాలంలో ఎత్తివేశారు. కోటానుకోట్ల సంపదపైనా, బంగారు, వజ్ర తదితర ఆభరణాల నిర్వహణపైనా ప్రభుత్వ జవాబుదారీతనం, పారదర్శకతపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో భక్తకోటికి తెలియచేయాలి. కోట్లాది రూపాయల సంపాదన పోగుపడుతున్నా అవన్నీ ఎక్కడికి పోతున్నాయో..సరైన రీతిలో వెచ్చిస్తున్నారో తెలియడం లేదు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాల్సింది పోయి వారి దర్శనానికే ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తెచ్చారు. గంటలు, రోజులు తరబడి క్యూలైన్లలో పడిగాపులు పడుతుంటే, విఐపిలు స్వేచ్ఛగా, సులువుగా దర్శనం చేసుకుని వెళు తున్నారు. వీటిని సరిదిద్దుకుని ముందుకు సాగాల్సిన అసవరం ఉంది.

# ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

## మెరుపు వరదలతో ఇళ్లు,రోడ్లు ధ్వంసం



**డెహ్రాడూన్, సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. డెహ్రాడూన్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. సహస్త్రధారలో వరద ధాటికి పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద,ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు,దుకాణాలు, హోటళ్లు దెబ్బతిన్నాయి. రహదారుల పైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు. తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. డెహ్రూడూన్‌లో సహస్త్రధార ప్రాంతంలో వరదలు సంభవించి రోడ్లు కొట్టుకుపోయాయని రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం మంగళవారం వెల్లడించింది. ఈ వరదల్లో చిక్కుకుపోయిన వారికి ఎస్‌డిఆర్ఎఫ్ బృందం సహాయక చర్యలు చేపట్టింది. ఇక ఉత్తరాఖండ్ జిల్లాలో వరదలు రావడంతో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని సమాచారం. దేవభూమి ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో సహా వంద మందికిపైగా ప్రజలను రెస్క్యూ దళం కాపాడింది. వర్షాల వల్ల సహస్త్రధార, మాల్ దేవతా, ముస్సోరీ ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు- విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ సిబ్బంది బృందాలుగా ఏర్పడి 300 - 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కాగా, ఈ వరదల వల్ల సహస్త్రధార, డెహ్రాడూన్‌లో కొత్త దకాణలు దెబ్బతిన్నాయి. ఈ వార్తవిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం డెహ్రాడూన్‌లో, సహస్త్రధార ప్రాంతాల్లో పర్యటించారు.

--------

# నేడు విశాఖలో సిఎం చంద్రబాబు పర్యటన

## ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



**విశాఖపట్టణం సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** ఒకరోజు పర్యటన నిమిత్తం ఈ నెల 17న బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖకు రానున్నారు. ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా, తాడేపల్లి నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరి 11-15 గంటలకు బీచ్ రోడ్డులో గల కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ కు చేరుకుంటారు. అక్కడినుండి ఉదయం 11-25 గంటలకు ఆర్కే బీచ్ రోడ్డులో గల ఏ యు సాగరిక ఫంక్షన్ హాల్ చేరుకుని, ఉమన్ అండ్ చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం 12 గంటల నుండి ఏ యూ కన్వెన్షన్ సెంటర్ లో ప్రధానమంత్రి వర్చువల్ గా ప్రారంభించే స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సాయంత్రం 3 గంటలకు హోటల్ రాడిసన్ బ్లూ లో జరిగే గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్ బిజినెస్ సమ్మేట్ లో పాల్గంటారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు బయలుదేరి 5 గంటల 20 నిముషాలకు కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ కు చేరుకుని గుంటూరు జిల్లా, తాడేపల్లి బయలుదేరి వెళతారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చీ, జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఇతర జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు కలిసి మంగళవారం పర్యటించి బందోబస్తు, ఇతర ఏర్పాట్లపై ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించి అధికారులకు సూచనలు చేశారు.

# ఎమ్మెల్సీ జయమంగళ రాజీనామా కేసు

## మండలి ఛైర్మన్‌కు హైకోర్టు షాక్
## ఖర్చుల కింద పదివేలు జమ చేయాలని ఆదేశాం



**అమరావతి, సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ రాజీనామా ఆమోదించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో శాసన మండలి ఛైర్మన్ తరపు న్యాయవాదికి మంగళవారం ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలంటే అందుకు ఖర్చుల కింద రూ.10వేలు చెల్లించాలంటూ సదరు న్యాయవాదిని ఈ కేసు విచారిస్తున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం 5 గంటల లోపు లీగల్ సర్వీస్ అథారిటీకి ఈ నగదు చెల్లింపులు జరగాలంటూ శాసన మండలి ఛైర్మన్ తరపు న్యాయవాదికి స్పష్టం చేశారు. జయమంగళవెంకట రమణ..తొలుత టీడీపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ కొద్ది నెలలకు ఆయనకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి.. శాసన మండలికి పంపారు. అనంతరం తనకు విలువ ఇవ్వడం లేదంటూ 2024, నవంబర్‌లో తన ఎమ్మెల్సీ పదవితోపాటు- వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. ఆ లేఖను శాసన మండలి ఛైర్మన్ కె. మోషేన్ రాజుకు స్వయంగా అందజేశారు. కానీ ఆ లేఖను ఛైర్మన్ ఆమోదించ లేదు. ఈ నేపథ్యంలో తన రాజీమానా లేఖను ఆమోదించేలా శాసన మండలి ఛైర్మన్‌ను ఆదేశించాలంటూ జయమంగళ వెంకట రమణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తమకు కొంత సమయం ఇవ్వాలంటూ శాసన మండలి ఛైర్మన్ తరపు న్యాయవాది కోర్టుకు కోరారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని.. మరింత సమయం అంటే ఎలా అంటూ జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. మరింత సమయం అంటే.. ఖర్చుల కింద రూ. 10 వేలు చెల్లించాలంటూ సదరు న్యాయమూర్తిని ఆదేశించారు. ఈ కేసు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

# భూమనఫేక్ ప్రచారంపై ప్రభుత్వం సీరియస్

## అలిపిరి వద్ద శ్రీమహావిష్ణువు విగ్రహం -ఇలాంటి ప్రచారాలపై చర్యలు తప్పవని హెచ్చరిక

**అమరావతి సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** తిరుపతిలో అలిపిరి వద్ద శ్రీమహా విష్ణువు విగ్రహాన్ని నిర్లక్ష్యంగా పడేశారని, ఘోర అపచారం జరిగిపోయిందంటూ కొందరు చేస్తోన్న దుష్ప్రచారాన్ని ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం ఖండించింది. దీని వెనుక ఉన్న అసలు నిజాన్ని వెల్లడిస్తూనే.. ఫేక్ ప్రచారాలతో భక్తుల మనోభావాల్ని దెబ్బతీసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవంటూ గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఈ అంశంపై 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. తిరుపతిలోని అలిపిరి ఓల్డ్ చెక్ పాయింట్ కారు పార్కింగ్ వద్ద శ్రీ మహావిష్ణువు విగ్రహం పడి ఉందని.. ఆ ప్రదేశమంతా అశుద్ధం, అపవిత్రంగా ఉందంటూ వైకాపా నేత భూమన కరణాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారంటూ ఓ వీడియోను కొందరు ప్రచారం చేస్తున్నారు. అంతేకాదు.. 'హిందుత్వ సంఘాలు, మఠాధిపతులు మేల్కొనాలి' అంటూ భక్తుల మనోభావాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పూర్తిగా ఉద్దేశపూర్వకంగా చేస్తున్న అసత్య ప్రచారం. ఈ విషయమై ఆరా తీసినప్పుడు తెలిసింది ఏంటంటే... ఆ విగ్రహం మహావిష్ణువుది కాదు. అసంపూర్ణంగా చెక్కిన శనీశ్వరుడి విగ్రహం. తయారీలో లోపం కారణంగా గతంలో ఇక్కడ శిల్పాలు చెక్కిన పట్టు కన్నయ్య అనే శిల్పి దాన్ని ఇక్కడ పడేశారు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. గత పదేళ్లుగా ఆ విగ్రహం అక్కడే పడి ఉంది. అందువల్ల ఎవరూ ఇటువంటి ఫేక్ ప్రచారాలను నమ్మొద్దు. అలాగే భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేసినా , షేర్ చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.

# దేశ రాజకీయాల్లో 1983వ సంవత్సరం ఓ సంచలనం

## 'సజీవ చరిత్ర' పుస్తకావిష్కరణలో సిఎం చంద్రబాబు



**అమరావతి సెప్టెంబర్ 16, ఆంధ్ర ప్రగతి** దేశ రాజకీయాల్లో 1983వ సంవత్సరం ఒక సంచలనమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంతో కొత్త చరిత్ర సృష్టించారని అన్నారు. గవర్నర్ రామ్‌లాల్ చర్యను దేశమంతా తిప్పికొట్టిందని అన్నారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ- ఆధ్వర్యంలో రూపొందించిన 'సజీవ చరిత్ర' పుస్తకాన్ని విజయవాడ పోరంకిలోని మురళీ రిసార్ట్సులో ఏర్పాటు- చేసి కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సజీవ చరిత్ర పుస్తకం ద్వారా 1984లో చోటు- చేసుకున్న వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. మూడున్నర దశాబ్దాలపాటు- కాంగ్రెస్ పాలనకు 1983 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు ఒక గుణపాఠమని చెప్పారు. 161 మంది ఎమ్మెల్యేలతో అప్పటికప్పుడు రామకృష్ణ స్టూడియోకి వెళ్లి క్యాంప్ పెట్టామని గుర్తుచేశారు. అప్పట్లో 18 నెలలకి ఒక ప్రభుత్వం మారేది.. మహా పోరాటంలో గెలిచింది ఒక్క ఎన్టీ రామారావు మాత్రమే అని తెలిపారు. ప్రజాస్వామ్యానికి జరిగిన ద్రోహంపై ప్రజలు తిరగబడ్డారన్నారు. ఇంద్రసేనారెడ్డి అప్పట్లో ఎమ్మెల్యేలు తీసుకురావడంలో చాలా కీలకపాత్ర పోషించారని ప్రశంసించారు. దేశంలో నాయకులందరినీ ఒక తాటి మీదకు తీసుకొచ్చేందుకు వెంకయ్యనాయుడు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఆ రోజు గవర్నర్ రామ్ లాల్ ఏకపక్షంగా వ్యవహరించారని చెప్పారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చారన్నారు. దేశంలో తమకు ఎవరూ ఆశ్రయం ఇవ్వకపోతే రామకృష్ణ హెగ్డే ఒక్కరే కర్ణాటకలో ఆశ్రయం ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే చాలామంది తిరిగి ఇంటికి వెళ్లిన పరిస్థితి ఉందని గుర్తుచేశారు. ఎన్టీఆర్‌కు భారత రత్న ఇచ్చేవరకు పోరాటం చేస్తామని.. కచ్చితంగా సాధిస్తామని స్పష్టం చేశారు. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అని చెప్పిన ఏ-కై-క వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. నదులు అనుసంధానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం అమలవుతోందని చెప్పారు. ఎన్టీఆర్ చేసిన ప్రతి ఒక్క సంక్షేమ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన యాంటీ- కాంగ్రెస్ ఉద్యమం దేశంలో ఇప్పుడు కూడా కొనసాగుతుందని తెలిపారు. ఎన్టీఆర్ వేసిన ఫౌండేషన్ ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం సుస్థిరంగా ఉండేందుకు దోహదపడుతోందన్నారు.

# తెలంగాణ బతుకమ్మపై షార్ట్ ఫిల్మ్ పోటీలు

## పోస్టర్‌ను విడుదల చేసిన దిల్‌రాజు

**హైదరాబాద్ , ఆంధ్ర ప్రగతి** తెలంగాణలో బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని యువ సృజనశీలురకు పట్టం కట్టేందుకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పేరిట షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తోంది. మూడు నిమిషాలు, ఐదు నిమిషాల్లోపు నిడివి కలిగిన రెండు కేటగిరీల్లో షార్ట్ ఫిల్మ్స్‌కు పంపించాలని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుసూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమం మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలను పంపించాలని దిల్ రాజు సూచించారు. సెప్టెంబరు 30వ తేదీలోపు ఎంట్రీలను పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా అందిన ఎంట్రీలను నిపుణులతో కూడిన జ్యూరీ సభ్యులు వీక్షించి ఎంపిక చేస్తారని దిల్ రాజు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి భవిష్యత్తులోనూ అనేక రకాలుగా ప్రోత్సహం ఇస్తామని చెప్పుకొచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను దిల్‌రాజు మంగళవారం విడుదల చేశారు. పోటీ-లో ఎంపికై-న షార్ట్ ఫిలిమ్స్‌కు ప్రథమ బహుమతి రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. 1 లక్ష చొప్పున అందిస్తారని వివరించారు. మరో ఐదుగురికి రూ. 20 వేల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేస్తారని ప్రకటించారు. వీటితో పాటు- బహుమతి గ్రహీతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను ప్రదానం చేస్తారని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు.



# ఆసియా కప్ మ్యాచ్‌లో భారత్ గెలవడం పక్కా

**• షోయబ్ అక్తర్ సంచలన వ్యాఖ్యలు**



దేశ మంతట కూడా భారత్, పాక్ ల మధ్య మ్యాచ్ కోసం నరాలు తెగె ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. అంతే కాకుండా ఆపరేషన్ సిందూర్ తర్వాత చిరకాల ప్రత్యర్థితో జరుగుతున్న మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్ కు మరింత హైవోల్టేజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే భారత్ లో దీనిపై పెద్ద రాజకీయా దుమారం చెలరేగుతుంది. పహల్గంలో మనదేశపౌరుల్ని మతం అడిగి మరీ చంపిన దాయాదికి పాక్ కు చెందిన వారితో మ్యాచ్ అవసరమా అంటూ కూడా అపోసిషన్ పార్టీలు మండిపడుతున్నాయి.ఆపరేషన్ సిందూర్ బాధితులు సైతం ఈ మ్యాచ్ పై తమ వ్యతిరేకతను చాటు తున్నారు. మరోవైపు దీనిపై భారత్ ఆడకుంటే.. పాయింట్స్ పాక్ కు వెళ్లిపోతాయని క్రీడల మంత్రి క్లారీటీ సైతం ఇచ్చారు. మరోవైపు పాక్ మాజీ బౌలర్ షోయబ్ అక్తర్ ఆసియాకప్ పై తన స్టైల్ లొ కామెంట్లు చేస్తున్నాడు. ఇప్పటికే ఈమ్యాచ్ కోసం టికెట్లు అమ్ముడు పోలేదంటూ కూడా వస్తున్న ప్రచారంను కొట్టిపారేశారు. తాజాగా.. మరోసారి ఈ మ్యాచ్ లో భారత్ గెలవడం పక్కా అంటూ జోస్యం చెప్పారు. ఈ మ్యాచ్‌లో ఒక షోలో జరిగిన చర్చలో అక్తర్ పాల్గొన్నాడు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టుపై ఒకవైపు ప్రశంసలు కురిపిస్తూనే పాకిస్తాన్‌కు వార్నింగ్ ఇచ్చాడు. భారత జట్టును పాకిస్తాన్‌ను అధిగమిస్తుందనే విషయం చాలా స్పష్టంగా కన్పిస్తుందన్నాడు. పాక్ ను ఘోరంగా ఓడించాలని చూస్తారు.. ఇది చాలా సులభమేనని వ్యాఖ్యానించాడు. టీమిండియా ఫైనల్‌లో పాక్‌తో కాకుండా ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడాలని చూస్తుందని అన్నాడు. విరాట్ కోహ్లిలేకపోవడం ఒక రకంగా పాక్ కు కలిసి వస్తుందని మిస్బా మరో వ్యాఖ్యత మాట్లాడగా.. దీన్ని అక్తర్ ఖండించాడు. భారత్ కనుక మొదట్లో వికెట్లు కోల్పోతే.. పాక్ కు విజయ అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లే అని అక్తర్ అన్నాడు. అంతే కాకుండా.. భారత మిడిలార్డర్ ఎంతో బలంగా ఉందో చెప్పాడు.

# టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్

టీమిండియా జెర్సీ కొత్త స్పాన్సర్ పై ఉత్కంఠ వీడింది. భారత క్రికెట్ జట్టు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ బీసీసీఐ తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం 2027 వరకు కొనసాగుతుంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించిన ప్లాట్‌ఫారమ్‌లపై ఆంక్షల కారణంగా, డ్రీమ్11తో కాంట్రాక్టును బీసీసీఐ మధ్యలోనే రద్దు చేసుకుంది. అనంతరం భారత్ ఎలాంటి స్పాన్సర్ లేకుండానే ఆసియా కప్ ఆడేందుకు వెళ్లడం తెలిసిందే. ఈ క్రమంలో భారత జట్టుకు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ డీల్ కుదుర్చుకుంది. కొత్త ఒప్పందం ప్రకారం అపోలో టైర్స్ ఒక్కో మ్యాచ్‌కు బీసీసీఐ క్రికెట్ బోర్డుకు 4.5 కోట్లు చెల్లిస్తుంది, ఇది డ్రీమ్11 గతంలో అందించిన 4 కోట్లను మించిపోయింది. గత డీల్ కంటే ఇప్పుడు ఒక్క మ్యాచ్ ద్వారా రూ.50 లక్షలు అధికంగా బీసీసీకి లాభం చేకూరనుంది. భారత్ బిజీగా అంతర్జాతీయ షెడ్యూల్‌ను కలిగి ఉండటంతో, ఈ ఒప్పందం టైర్ల దిగ్గజానికి భారీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును ఇస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందం భారత క్రికెట్‌లో అత్యంత విలువైన స్పాన్సర్‌షిప్ ఒప్పందాలలో ఒకటిగా పరిగణిస్తారు. సెప్టెంబర్ 16న స్పాన్సర్‌షిప్ బిడ్డింగ్ నిర్వహించారు. ఇక్కడ అపోలో టైర్స్ ఈ ఒప్పందాన్ని పొందడానికి ఇతర పోటీదారులను అధిగమించింది. ఇతర బలమైన పోటీదారులలో కాన్వా, జెకె టైర్ ఉన్నాయి. అయితే బిర్లా ఆప్టస్ పెయింట్స్ ప్రారంభంలో ఆసక్తి చూపించినా, చివరకు అధికారిక బిడ్‌ను దాఖలు చేయలేకపోయింది.డ్రీమ్11 వివాదం తర్వాత, బీసీసీఐ ఈసారి మరింత జాగ్రత్తగా వ్యవహరించింది. బెట్టింగ్, జూదం, క్రిప్టోకరెన్సీ, ఆన్‌లైన్ గేమింగ్, పొగాకులకు సంబంధించిన కంపెనీలు పాల్గొనడాన్ని బీసీసీఐ నిషేధించింది. అదనంగా, ఇప్పటికే స్పోర్ట్‌వేర్, బ్యాంకింగ్, నాన్-ఆల్కహాలిక్ పానీయాలు, బీమా, అభిమానులు, వినియోగదారుల మన్నికైన వస్తువుల వంటి విభాగాలలో భాగస్వామ్యం కలిగి ఉన్న సంస్థలను ఈ ప్రక్రియ నుండి మినహాయించారు.స్పాన్సర్‌షిప్ బిడ్‌ల కోసం బీసీసీఐ 2 స్పష్టమైన విభాగాలలో ఆంక్షలు విధించింది. ఒకటి నిషేధిత బ్రాండ్ కేటగిరీలు, బ్లాక్ చేసిన బ్రాండ్ కేటగిరీలు.నిషేధిత కేటగిరీలలో ఏ పరిస్థితుల్లోనూ పాల్గొనకూడని కొన్ని పరిశ్రమలు ఉన్నాయి. ఇవి ఆల్కహాల్ ఆధారిత ఉత్పత్తులు, బెట్టింగ్, జూదం సర్వీసెస్, క్రిప్టోకరెన్సీ వెంచర్లు, ఆన్‌లైన్ మనీ గేమింగ్ లేదా ఆన్‌లైన్ గేమింగ్ చట్టం 2025 కింద నిషేధిత కార్యకలాపాలు, పొగాకు ఉత్పత్తులు, ప్రజల నైతికతకు అభ్యంతరకరమైన బ్రాండ్‌లు (అంటే వయోజన కంటెంట్) ఉన్నాయి.. బ్లాక్ చేసిన కేటగిరీలలో భారత క్రికెట్ జట్టు ఇప్పటికే భాగస్వామ్యం కలిగి ఉన్న రంగాలు ఉన్నాయి. అంటే ప్రస్తుత స్పాన్సర్ కాకపోతే ఈ పరిశ్రమల నుండి కొత్త బిడ్డర్‌లను అంగీకరించడం లేదు. ఇందులో అథ్లెజర్, స్పోర్ట్‌వేర్ (అడిడాస్), బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, నాన్-ఆల్కహాలిక్ కోల్డ్ బెవరేజస్ , ఫ్యాన్లు, మిక్సర్‌ల వంటి గృహోపకరణాలు (ఆటమ్‌బర్గ్ టెక్నాలజీస్), బీమా వంటివి ఉన్నాయి.




# నిన్ను నగ్నంగా చూడాలని ఎవరూ అనుకోరు




**• ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జేసన్ గిల్లెస్పి**

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హెడెన్ ఇటీవల ఇచ్చిన స్టేట్‌మెంట్ క్రీడావర్గాల్లో హాట్ టాపిక్ అయ్యింది. 2025 యాషెస్ సిరీస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ సెంచరీ బాదకపోతే మెల్‌బోర్న్ మైదానంలో నగ్నంగా నడుస్తానంటూ హాట్ కామెంట్స్ చేశాడు. హెడెన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. అయితే దీనిపై తన మాజీ సహచర ఆటగాడు జేసన్ గిల్లెస్పి స్పందించాడు. తాజాగా ఓ స్పోర్ట్స్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న గిల్లెస్పి, హెడెన్ బోల్డ్ స్టేట్‌మెంట్‌ను ప్రస్తావించాడు. దీనిపై ఆతడు ఫన్నీగా రియాక్ట్ అయ్యాడు. హెడెన్ మైదానంలో నగ్నంగా నడవాలని ఎవరూ కోరుకోవడం లేదని అన్నాడు. అలాగే గతంలో హెడెన్ తనతో చేసిన ఛాలెంజ్‌ను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. బంగ్లాదేశ్‌లో బంగ్లా జట్టుపై టెస్టు మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసినప్పుడు కూడా హెడెన్ ఇలాంటి వ్యాఖ్యలే చేశాడని గుర్తుచేశాడు. "గతంలో బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంలో డబుల్ సెంచరీ బాదినప్పుడు కూడా హెడెన్ నాతో ఇలాగే ఛాలెంజ్ చేశాడు. నేను 70 - 80 స్కోర్ వద్ద ఉన్నప్పుడు, 'నువ్వు సెంచరీ లేదా డబుల్ సెంచరీ బాదితే నేను నగ్నంగా తిరుగుతా' అని అన్నాడు. దీనికి నేను 'ఓకే, కానీ మనం ఇప్పుడు ముస్లిం దేశంలో ఉన్నామని నువ్వు గుర్తుంచుకో. అలాంటివి ఇక్కడ వర్కౌట్ అవ్వవు' అని అతడికి చెప్పాను. . ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. కానీ ఒక్క శతకం లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్ హేడెన్, రూట్‌పై ఒత్తిడి పెంచేలా ఈ ఛాలెంజ్ విసిరాడు.

# హాంకాంగ్‌ను చిత్తు చేసిన లంక

ఆసియాకప్ లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక జోరు కొనసాగిస్తోంది. వరుసగా రెండో విజయాన్ని సాధించి, టోర్నీలో సూపర్-4కి మరింత చేరువైంది. సోమవారం దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో హాంకాంగ్ పై 4 వికెట్లతో కాస్త చెమటోడ్చి విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 149 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ నిజఖత్ ఖాన్ సూపర్బ్ ఫిఫ్టీ (38 బంతుల్లో 52 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో దుష్మంత చమీరకు రెండు వికెట్లు దక్కాయి. ఛేజింగ్ ను లంక.. 18.5 ఓవర్లలో 6 వికెట్లకు 153 పరుగులు చేసి, పూర్తి చేసింది. ఓపెనర్ పతుమ్ నిసాంక అద్భుత అర్ధ సెంచరీ (44 బంతుల్లో 68, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) తో సత్తాచాటి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో యాసిమ్ ముర్తుజా కు రెండు వికెట్లు దక్కాయి. ఈ ఫలితంతో మూడు మ్యాచ్ ల్లోనూ ఓడిన హాంకాంగ్ టోర్నీ నుంచి ఔట్ అయింది. గ్రూప్-బిలో సూపర్-4కి చేరేందుకు లంక, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ లకు చాన్స్ ఉంది.



ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ మంచి బ్యాటింగ్ పనితీరును ప్రదర్శించింది. ముఖ్యంగా ఓపెనర్లు జీషాన్ అలీ (23), అన్షీ రాత్ (48) చక్కని పునాది వేశారు. వీరిద్దరూ తొలి వికెట్ కు 41 పరుగులు జోడించారు. ఆ తర్వాత నిజఖత్ అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. లంక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని, 36 బంతుల్లోనే ఫిఫ్టీ బాదాడు. అన్షీ కూడా వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదడంతో స్కోరు బోర్డు వేగంగానే కదిలింది. అయితే కీలక దశలో లంక బౌలర్లు వికెట్లు తీయడంతో హాంకాంగ్ భారీ స్కోరు చేయలేక పోయింది. పసికూన హాంకాంగ్ పై ఓ మాదిరి ఛేజ్ చేయడానికి లంక తడబడింది. ఆరు వికెట్లను కోల్పోయి, టార్గెట్ ను ఛేదించింది. ఆరంభంలోనే కుశాల్ మెండిస్ (11), కమిల్ మిషారా (19) ఔటైనా, కుశాల్ పెరీరా (20)తో చక్కని భాగస్వామ్యం నెలకొల్పాడు. గ్రౌండ్ కు నలువైపులా బౌండరీలు బాదుతూ, వేగంగా పరుగులు సాధించాడు. ఈక్రమంలో 35 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుని, ఔటయ్యాడు. ఈ దశలో వెంటవెంటనే వికెట్లు కోల్పోయినా, దసున్ షణక (6 నాటౌట్), వనిందు హసరంగా (20 నాటౌట్) కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. వీరిద్దరూ వేగంగా ఆడి ఏడో వికెట్ కు కీలకమైన 26 పరుగులు జోడించి, జట్టును ఒడ్డున పడేశారు. నిసాంకకు ప్లేయర్ ఆఫ్ దమ్యాచ్ అవార్డు దక్కింది. మంగళవారం ఆఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఆఫ్ఘాన్ గెలిచినట్లయితే లంకతోపాటు ఆఫ్ఘాన్ జట్టు కూడా సూపర్-4కి చేరుకుంటుంది. ఒకవేళ బంగ్లా గెలిస్తే, లంక-ఆఫ్ఘానిస్థాన్ మ్యాచ్ ఫలితం తేలే వరకు ఆగాల్సి ఉంటుంది.

# స్పీడ్ స్కేటింగ్‌లో ఆనంద్ స్వర్ణ చరిత్ర

న్యూఢిల్లీ: భారత స్కేటర్ ఆనంద్ కుమార్ వేల్‌కుమార్ చరిత్ర సృష్టించాడు. చైనాలో జరుగుతున్న స్పీడ్ స్కేటింగ్ వరల్డ్ చాంపియన్‌షిప్సలో దేశానికి తొలి స్వర్ణం అందించాడు. తమిళనాడుకు చెందిన 22 ఏళ్ల ఆనంద్ సీనియర్ పురుషుల 1000 మీటర్ల స్ప్రింట్‌లో ఒక నిమిషం 24.924 సెకన్ల టైమింగ్‌తో టాప్‌లో నిలిచాడు. ఆనంద్.. రెండ్రోజుల క్రితం ఇదే టోర్నీ 500 మీటర్ల స్ప్రింట్‌లో కాంస్య పతకం సాధించాడు. దేశానికి మొదటి బంగారు పతకం అందించిన ఆనంద్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. నీ విజయం ఎంతో మంది యువకులకు స్ఫూర్తిదాయకమన్నారు.



# ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా ఎదగనున్న స్మృతి మంధానా




ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నమెంట్‌కు ముందు భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధానా సంచలనం సృష్టించింది. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నెంబర్ 1 బ్యాట్స్‌మెన్‌గా నిలిచింది. ఈ ర్యాంక్‌లో ఆమె ఇంగ్లాండ్ స్టార్ ప్లేయర్ నాట్ సీవర్‌ను వెనక్కి నెట్టింది. ఇప్పుడు నాట్ సీవర్ రెండో స్థానానికి పడిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈ ర్యాంకింగ్స్‌లో మంధానా తప్ప మరే భారతీయ బ్యాట్స్‌మెన్ టాప్ 10లో లేదు.ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో స్మృతి మంధానా అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో ఆమె 58 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్ కారణంగా ఆమెకు 7 రేటింగ్ పాయింట్లు లభించాయి. దీంతో ఆమె నాట్ సీవర్‌ను అధిగమించి 4 పాయింట్ల ఆధిక్యంతో అగ్రస్థానంలో నిలిచింది.స్మృతి మంధానా ప్రపంచ నెంబర్ 1 బ్యాట్స్‌మెన్‌గా నిలవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో 2019లో కూడా ఆమె ఈ ఘనత సాధించింది. ఇప్పుడు మహిళల వన్డే వరల్డ్ కప్‌కు ముందు ఆమె ఈ ర్యాంక్ సాధించడం ఆమె ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. స్మృతి మంధానా ఆత్మవిశ్వాసంతో ఆడితే, అది మొత్తం జట్టుకు గొప్ప ప్రోత్సాహం ఇస్తుంది.ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధానా మాత్రమే టాప్ 10లో ఉన్నప్పటికీ, ఇతర భారతీయ ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌లో కూడా మార్పులు వచ్చాయి. స్మృతి మంధానాతో కలిసి ఓపెనింగ్ చేసే ప్రతీకా రావల్ ర్యాంకింగ్‌లో 4 స్థానాలు ఎగబాకింది. హర్లీన్ డియోల్ ర్యాంకింగ్‌లో 5 స్థానాలు ఎగబాకి ప్రతీకా రావల్ కంటే ఒక స్థానం వెనుక, 43వ స్థానంలో ఉంది. ఐసీసీ మహిళల వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ మాత్రమే టాప్ 10లో ఉంది. ఆమె 3 స్థానాలు దిగజారినప్పటికీ, 7వ స్థానంలో కొనసాగుతోంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ తన నాలుగో స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ ర్యాంకింగ్స్ మహిళల వరల్డ్ కప్‌కు ముందు భారత జట్టుకు మంచి ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి. ముఖ్యంగా స్మృతి మంధానా నెంబర్ 1 స్థానంలో ఉండటం జట్టుకు చాలా బలం.

# పాకిస్థాన్‌కు ఉన్న పరువు కూడా పోయింది



పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌పై భారత క్రికెట్ దిగ్గజం సౌరవ్ గంగూలీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ తన గౌరవాన్ని కోల్పోయిందని తెలిపాడు. ఆ జట్టులో నాణ్యత లోపించిందని, భారత్‌కు కనీసం పోటీ కూడా ఇవ్వలేదని అభిప్రాయపడ్డాడు. ఆసియాకప్ 2025 టోర్నీలో పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసింది. గత ఆదివారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను 7 వికెట్లతో భారత్ ఓడించింది. ఈ మ్యాచ్‌పై తాజాగా ఓ వార్తా సంస్థతో మాట్లాడిన గంగూలీ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్, పాక్ మ్యాచ్‌ను 15 ఓవర్లు మాత్రమే చూశానని, ఆ తర్వాత ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ వీక్షించానని చెప్పాడు. 'పాకిస్థాన్ జట్టు ఏ దశలోనూ కనీస పోటీ ఇవ్వలేదు. అసలు ఆ జట్టులో నాణ్యమైన ఆటగాళ్లే లేరు. టీమిండియా మాత్రం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజాలు లేకుండానే టోర్నీలో రాణిస్తోంది. ఆసియా కప్ 2025లో టీమిండియా.. పాకిస్థాన్‌తో పాటు మిగతా అన్ని జట్ల కంటే కూడా భారత్ ఎంతో ముందంజలో ఉంది. భారత్ ఎప్పుడూ అత్యుత్తమ జట్టే. ఈ మ్యాచ్ ఫలితం చూసి నేనేం ఆశ్చర్యపోలేదు. వాస్తవానికి ఈ మ్యాచ్‌ను నేను తొలి 15 ఓవర్లు మాత్రమే చేశాను. ఆ తర్వాత ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ చూశాను. భారత్, పాక్ మ్యాచ్‌లు అంటే గతంలో మాది ఉత్కంఠగా సాగడం లేదు. భారత్‌కు పాకిస్థాన్ కనీస పోటీ ఇవ్వడం లేదు. మ్యాచ్‌లన్నీ ఏకపక్షంగా సాగుతున్నాయి. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌ల కంటే, భారత్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, శ్రీలంక మ్యాచ్‌లు ఆసక్తిగా ఉంటున్నాయి. చివరకు భారత్, అఫ్గానిస్థాన్ మ్యాచ్‌లు కూడా ఉత్కంఠగా సాగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్-పాక్ మ్యాచ్‌కు ఇంత హైప్ అవసరం లేదు. ఇప్పుడంతా ఏకపక్షమే.'అని గంగూలీ అభిప్రాయపడ్డాడు.

## 'కిష్కింధపురి'పై మెగాస్టార్ ప్రశంసలు..



యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన చిత్రం 'కిష్కింధపురి'. ఇటీవల థియేటర్లలో విడుదలై పాజిటివ్ టాక్‌తో ప్రదర్శితమవుతున్న ఈ సినిమాకు మెగాస్టార్ చిరంజీవి నుంచి అద్భుతమైన ప్రశంసలు అందాయి. ఈ చిత్రంపై తన అభిప్రాయాలను పంచుకుంటూ ఆయన విడుదల చేసిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, "'కిష్కింధపురి' సినిమా నాకు నిజంగా బాగా నచ్చింది. ఇది కేవలం సాధారణ హారర్ థ్రిల్లర్ మాత్రమే కాదు. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి ఎంచుకున్న సైకలాజికల్ యాంగిల్ చాలా కొత్తగా, ఆసక్తికరంగా అనిపించింది" అని కొనియాడారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటన ఎంతో బాగుందని, అనుపమ పరమేశ్వరన్ కూడా తన పాత్రకు పూర్తి న్యాయం చేసిందని మెచ్చుకున్నారు. సినిమా సాంకేతిక అంశాల గురించి కూడా చిరంజీవి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "చైతన్ భరద్వాజ్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు మంచి ఎనర్జీ ఇచ్చాయి. టెక్నికల్ వర్క్ సినిమా స్థాయిని మరింత పెంచింది. నా తదుపరి చిత్రం 'శివ శంకర వరప్రసాద్ గారు'కు నిర్మాతలుగా ఉన్న సాహు గారపాటి ఈ సినిమాకు మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉంది" అని తెలిపారు. ఇలాంటి ఒక కొత్త ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని, థియేటర్లలో చూసి ఈ చిత్రాన్ని ప్రోత్సహించాలని ఆయన ప్రేక్షకులను కోరారు. ప్రస్తుతం మంచి స్పందనతో నడుస్తున్న 'కిష్కింధపురి' చిత్రానికి మెగాస్టార్ ప్రశంసలు తోడవడంతో రాబోయే రోజుల్లో బాక్సాఫీస్ వద్ద వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## బ్లాక్ బస్టర్ తరువాత కనిపించని బ్యూటీ!



హీరోయిన్ అంటే గ్లామరస్ గానే ఉండాలి .. పాటలకి ముందే రావాలి .. పాటల్లో మాత్రమే కనిపించాలి అనే రోజులు పోయాయి. ఇప్పుడు చాలామంది హీరోయిన్స్ నటన ప్రధానమైన పాత్రలను మాత్రమే ఒప్పుకుంటూ వెళుతున్నారు. అలాంటి హీరోయిన్స్ లో సాయిపల్లవి .. నిత్యామీనన్ .. ఆ తరువాత స్థానంలో ఐశ్వర్య రాజేశ్ కనిపిస్తుంది. కోలీవుడ్ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతూ, తెలుగు తెరపై చోటు సంపాదించుకున్న కథానాయిక ఆమె.
ఐశ్వర్య రాజేశ్ గతంలో కొన్ని తెలుగు సినిమాలు చేసింది. అయితే తెలుగులో ఆమె నేరుగా చేసిన సినిమాలకంటే కూడా, తమిళం నుంచి ఓటీటీకి వచ్చిన అనువాదాలు ఇక్కడి ప్రేక్షకులకు మరింత చేరువ చేశాయి. ఆ జాబితాలో డ్రైవర్ జమున .. గ్రేట్ ఇండియన్ కిచెన్ .. సొపన సుందరి .. ఫర్హానా వంటి సినిమాలు కనిపిస్తాయి. ఈ సినిమాలలోని ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె అభిమానులుగా మారిపోయారు. అలాంటి ఐశ్వర్య రాజేశ్ కి ఈ ఏడాది ఆరంభంలోనే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బ్లాక్ బస్టర్ పడింది. ఈ సినిమాలో ఆమె పాత్రకి కూడా మంచి పేరు వచ్చింది. ఈ సినిమా తరువాత ఐశ్వర్య రాజేశ్ ఇక్కడ వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్లడం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ అలాంటి వాతావరణమేమీ కనిపించడం లేదు. కన్నడ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతుండటం .. తమిళంలో బిజీగా ఉండటమే అందుకు కారణమా? లేదంటే సరైన కథలు రాకపోవడమా? అనేదే ఆమె అభిమానులకు అర్థం కావడం లేదు.

## సైలెంట్ గా పని కానిచ్చేస్తున్న తారక్



ఎన్నో ఆశలు పెట్టుకుని బాలీవుడ్ ఎంట్రీ ఇస్తూ ఎన్టీఆర్ చేసిన వార్2 సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అవడంతో తారక్ కొంత కాలం పాటూ అన్నింటి నుంచి గ్యాప్ తీసుకున్నారు. ఇప్పుడు మళ్లీ అన్నింటినీ అధిగమించి, తన నెక్ట్స్ మూవీ షూటింగ్ లో జాయిన్ అయ్యారు తారక్. ఎన్టీఆర్ తన తర్వాతి సినిమా డ్రాగన్ ను కెజిఎఫ్, సలార్ ఫేమ్ ప్రశాంత్ నీల్ తో చేస్తున్న విషయం తెలిసిందే. జనవరి వరకు నో అప్డేట్స్ ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుండగా, లాస్ట్ వీక్ ఈ సినిమా షూటింగ్ ను చిత్ర యూనిట్ ఎలాంటి అనౌన్స్‌మెంట్ లేకుండానే తిరిగి మొదలుపెట్టినట్టు సమాచారం. అంతేకాదు, డ్రాగన్ కు సంబంధించి ఎలాంటి అప్డేట్స్ ను చిత్ర యూనిట్ వచ్చే ఏడాది జనవరి వరకు రిలీజ్ చేయడానికి రెడీగా లేదని సన్నిహిత వర్గాల నుంచి తెలుస్తోంది. భారీ నష్టాల్ని మిగిల్చిన వార్2 అటు ప్రశాంత్ నీల్, ఇటు ఎన్టీఆర్ ఇద్దరూ కూడా డ్రాగన్ ను భారీ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కించడంపైనే తమ దృష్టి పెట్టారని తెలుస్తోంది. ఈ సారి ఆడియన్స్ ను కచ్ఛితంగా మెప్పించేలా ఎన్టీఆర్ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారట. వార్2 సినిమా ఎన్టీఆర్ కెరీర్ కు భారీ నష్టాన్ని కలిగించడంతో పాటూ డిస్ట్రిబ్యూటర్లకు బాగా నష్టాలను మిగిల్చింది. డ్రాగన్ లో రిషబ్ శెట్టి గెస్ట్ రోల్ అందుకే ఈ సినిమా విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందు నుంచే తారక్ జాగ్రత్తపడుతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో మరికొన్ని సర్‌ప్రైజులు కూడా ఉంటాయని అంటున్నారు. డ్రాగన్ సినిమాలో కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి గెస్టు రోల్ లో కనిపించనున్నారని సమాచారం. ఈ విషయంపై మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేనప్పటికీ ఎన్టీఆర్ తో తనకున్న బాండింగ్ వల్ల రిషబ్ ఈ క్యారెక్టర్ ను చేయడానికి ఒప్పుకున్నారని తెలుస్తోంది. రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది.

## చూపు తిప్పనివ్వని అందాల స్టార్ కిడ్



బాలీవుడ్‌లో ప్రస్తుతం ఉన్న యంగ్ స్టార్స్‌లో ఎక్కువ శాతం స్టార్ కిడ్స్ అనడంలో సందేహం లేదు. ఇండస్ట్రీకి ప్రతి ఏడాది ఎంతో మంది స్టార్ కిడ్స్ పరిచయం అవుతూ ఉంటారు. అయితే స్టార్ బ్యాక్ గ్రౌండ్ ఉన్నంత మాత్రాన వారు ఇండస్ట్రీలో కొనసాగడం సాధ్యం కాదు. వారిలో ప్రతిభ, అందం, ఇంకా అణుకువ ఉంటేనే ఇండస్ట్రీలో ఉంటారు. ప్రతి ఏడాది ఎంట్రీ ఇచ్చిన స్టార్ కిడ్స్ లో దాదాపుగా సగం మంది ఇండస్ట్రీ బయటకు వెళ్లి పోతారు. అలా నెపో కిడ్ గా ఎంట్రీ ఇచ్చిన అనన్య పాండేను మొదట అంతా చాలా తక్కువ సమయంకే కనిపించకుండా పోతుందని అంతా భావించారు. కానీ తన ప్రతిభ చూపిస్తూ, అందాల ఆరబోత చేస్తూ, సోషల్ మీడియా ద్వారా, వెండి తెరపై తనదైన సత్తా చాటడం ద్వారా బాలీవుడ్‌లో మెల్ల మెల్లగా స్టార్ హీరోయిన్స్ స్థాయికి చేరుకునేందుకు గాను తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. కేసరి 2 తో వచ్చిన అనన్య పాండే ఆకట్టుకునే అందం ఉన్నప్పటికీ ఈ అమ్మడికి లక్ కలిసి రాలేదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి వరుస సినిమాలు చేయాలి అనుకున్న సమయంలోనే కరోనా వల్ల ఈమె ప్లాన్స్ రివర్స్ అయ్యాయి. అంతే కాకుండా ఇష్టం లేకుండా చేసిన లైగర్ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. విజయ్ దేవరకొండ హీరోగా పూరి దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ మిగిల్చింది. దాంతో కాస్త జాగ్రత్త పడ్డ ఈ అమ్మడు బాలీవుడ్‌లోనే సినిమాలు చేయడం మొదలు పెట్టింది. ఈ ఏడాది ఇప్పటికే కేసరి 2 సినిమాతో వచ్చిన అనన్య పాండే వచ్చే ఏడాది మరో రెండు మూడు సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అవకాశాలు ఉన్నాయి. ఈ అమ్మడికి హిట్ లేకున్నా వరుస ఆఫర్లు రావడంకు కారణం ఈమె అందం అనడంలో సందేహం లేదు. రెగ్యులర్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం అందరికీ తెలిసిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో 26.5 మిలియన్‌ల ఫాలోవర్స్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 26.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు ఏ ఫోటో షేర్ చేసినా నిమిషాల్లో వైరల్ అవుతుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఎలాంటి డ్రెస్ వేసినా అనన్య పాండే చూపు తిప్పనివ్వదు. అలాంటి అనన్య పాండే ఈసారి థైస్ ను చూపిస్తూ కవ్వించే విధంగా ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆగి మరీ ఈ అమ్మడి ఫోటోలు చూసే వారు చాలా మంది ఉన్నారు. సింపుల్ హెయిర్ స్టైల్ తో, డీసెంట్ మేకోవర్‌తో అనన్య పాండే ఈ ఔట్ ఫిట్ లో భలే ఉంది అంటూ అభిమానులతో పాటు, సోషల్ మీడియాలో ఆమెను ఫాలో అయ్యే వారు, అంతే కాకుండా నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న లేడీకి కమర్షియల్ బ్రేక్ తప్పనిసరిగా రావాలంటూ కోరుకుంటున్నాం అంటున్న వారు చాలా మంది ఉన్నారు.

## రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో..
## 'మారెమ్మ' గ్లింప్స్‌తో మాస్ ఎంట్రీ



టాలీవుడ్ ఇండస్ట్రీకి మరో స్టార్ వారసుడు పరిచయం కాబోతున్నాడు. మాస్ మహారాజా రవితేజ సోదరుడు, నటుడు రఘు తనయుడు మాధవ్ భూపతి రాజు 'మారెమ్మ' అనే చిత్రంతో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. సోమవారం మాధవ్ పుట్టినరోజు సందర్భంగా, చిత్ర బృందం ఈ సినిమాకు సంబంధించిన ఓ ప్రత్యేక గ్లింప్స్ వీడియోను విడుదల చేసి ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది.
విడుదలైన ఈ గ్లింప్స్‌లో మాధవ్ పూర్తి మాస్ అవతారంలో కనిపించి ఆకట్టుకున్నాడు. గుబురు గడ్డం, రగ్గడ్ లుక్‌తో లుంగీ కట్టుకొని నడుస్తున్న తీరు, అతని బాడీ లాంగ్వేజ్ చూస్తుంటే.. తొలి సినిమాతోనే బలమైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యాడని స్పష్టమవుతోంది. ఈ వీడియోతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. ముఖ్యంగా మాధవ్ స్క్రీన్ ప్రెజెన్స్, ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్స్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మాచర్ల నాగరాజు దర్శకత్వం వహిస్తున్న 'మారెమ్మ' చిత్రాన్ని మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్నారు. ఇది పూర్తిగా గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎమోషనల్ డ్రామా అని చిత్ర యూనిట్ తెలిపింది. వాస్తవిక ఘటనల స్ఫూర్తితో, సహజమైన వాతావరణంలో ఈ సినిమాను చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాతలు వెల్లడించారు.
ఈ సినిమాలో మాధవ్ సరసన దీపా బాలు హీరోయిన్‌గా నటిస్తోంది. వికాస్ వశిష్ఠ, వినోద్ కుమార్, దయానంద్ రెడ్డి, రూపా లక్ష్మి వంటి నటులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ప్రశాంత్ విహారి సంగీతం సమకూరుస్తున్నారు.